మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 116 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad



## సైనికుల త్యాగాలను దేశం మరవదు

- ఉగ్రవాదులను సమూలంగా పెకిలిస్తాం
- కార్గిల్ అమరులకు ప్రధాని మోడీ నివాళి
- పాక్‌కు పరోక్షంగా గట్టి హెచ్చరికలు
- షింకున్‌లా టన్నెల్ ప్రాజెక్ట్ నిర్మాణ పనులకు శ్రీకారం



2లో..

# త్వరలో స్థానిక ఎన్నికలు



## ధరణి సమస్యలకు శాశ్వత పరిష్కారం

- పోర్టల్ సమస్యలపై లోతుగా అధ్యయనం
- భవిష్యత్‌లో ఇబ్బందులు తలెత్తకుండా నిర్ణయం
- ప్రజాభిప్రాయంతో పాటు...అఖిలపక్షంలో చర్చ
- అసెంబ్లీలోనూ చర్చించిన తరవాత మార్పులు
- అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

హైదరాబాద్, (ప్రజా మంటలు): ధరణి సమస్యల పరిష్కారానికి మరింత లోతుగా అధ్యయనం చేయాలని అధికారులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ధరణి సమస్యల పరిష్కారానికి మరింత లోతుగా అధ్యయనం చేయడం ద్వారా మిగతా 2లో..




- ఎన్నికల ప్రక్రియ వేగవంతం చెయ్యండి
- బీసీ కమిషన్ ఆధారంగానే ఎన్నికలు
- వీలైనంత త్వరగా ప్రక్రియ పూర్తి చేయాలి
- స్థానిక ఎన్నికలపై సీఎం రేవంత్ సమీక్ష
- త్వరలోనే వివరాలు వెల్లడించనున్న ప్రభుత్వం

హైదరాబాద్, (ప్రజా మంటలు): తెలంగాణలో పంచాయతీ ఎన్నికలకు ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. పార్లమెంట్ ఎన్నికలు ముగియడం, బడ్జెట్ సమావేశాలు కూడా ముగింపునకు రానుండడంతో ఒకటి రెండు నెలల్లో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని భావిస్తోంది. దీనికితోడు వాతావరణం కూడా ఇప్పుడు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉంది. దీంతో ప్రజల్లో సానుకూలత ఉన్నప్పుడే ఎన్నికల్లో లబ్ది పొందాలన్న ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఈ క్రమంలో వచ్చే నెలలో అంటే ..మరి కొద్దిరోజుల్లోనే నగారా మోగనుందని తెలుస్తోంది. త్వరలోనే ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసి, ఆగస్టు నెల చివరి వరకు పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. అయితే ఐదేండ్ల క్రితం ఎన్నికల్లో కేటాయించిన రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలు నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించినట్లు సమాచారం. శుక్రవారం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇప్పటికే సర్పంచుల పదవీకాలం ముగిసి ఆరు నెలలు కావస్తున్నం దున రిజర్వేషన్లలో మిగతా 2లో..

## మేడిగడ్డలో నీటి నిలువ చేస్తే మిగతా బ్యారేజీలకు ముప్పు

- కొట్టుకుపోతే భద్రాచలం సహా 44 గ్రామాలు మునక
- కేటీఆర్ కుట్రపూరితంగా డిమాండ్
- ప్రాజెక్టు వ్యయం అడ్డగోలుగా పెంచారు
- మేడిగడ్డ పంపింగ్‌తో భారీ నష్టం జరిగే ప్రమాదం
- పూర్తి స్థాయిలో మోటార్లు నడిస్తే కరెంటుబిల్లే రూ.10వేల కోట్లు
- రూ.94 వేల కోట్లు ఖర్చుతో కేవలం 93 వేల ఎకరాల ఆయకట్టు
- చేసిన తప్పిదాలకు కేసీఆర్, కేటీఆర్‌లు క్షమాపణలు చెప్పాలి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫైర్



హైదరాబాద్, (ప్రజా మంటలు): కమిషన్లకు కక్కుర్తిపడి కెసిఆర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిలిపేశారని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. అలాగే కాళేశ్వరం ప్రాజెక్టు వ్యయం రూ.38,500 కోట్ల నుంచి రూ.80వేల కోట్లకు పెంచారని అన్నారు. కాగ్ లెక్కల ప్రకారం ఆ ప్రాజెక్టు పూర్తి కావాలంటే రూ.1.47లక్షల కోట్లు కావాలి. కాళేశ్వరం ప్రాజెక్టు రన్నింగ్ కాస్ట్ కూడా చాలా ఎక్కువ. ప్రాజెక్టులోని మిగతా 2లో..

## రెడ్‌బుక్ తెరవక ముందే ఢిల్లీలో గగ్గోలు

**అదేదో అసెంబ్లీకి వచ్చి చేస్తే..సమాధానం ఇచ్చేవాళ్లం- జగన్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి లోకేశ్**

అమరావతి,జూలై26 (ప్రజా మంటలు): ఇంకా రెడ్ బుక్ తెరవక ముందే జగన్ ఢిల్లీ దాకా వెళ్లి గగ్గోలు పెడుతున్నారంటూ మంత్రి లోకేశ్ వ్యాఖ్యలు చేశారు. పీవీ నరసింహా రావుకు భారతరత్నపై స్పందించమని జాతీయ మీడియా కోరితే విజయసాయి పేరు చెప్పి వెళ్ళిపోయారన్నారు. రెడ్‌బుక్‌కు మాత్రం జాతీయ మీడియా వెంటపడి బతిమాలి, పిలిపించి మరీ ప్రచారం కల్పించారంటూ ఎద్దేవా చేశారు. గత ఐదేళ్ల కాలంలో జగన్ రెండు మీడియా సమావేశాలు పెడితే... 11 సీట్లు వచ్చాక నెల రోజుల వ్యవధిలో ఐదు మీడియా సమావేశాలు పెట్టారని చెప్పు కొచ్చారు. ఏపీ అసెంబ్లీ సమావేశాలు శుక్రవారంతో ముగిసాయి. ఈ క్రమంలో అసెంబ్లీ చివరి రోజు కావటంతో విద్య, ఐటీ శాఖమంత్రి నారా లోకేష్‌కు వినతులు వెల్లువెత్తాయి. శుక్రవారం నాడు లోకేష్‌ను పలువురు నామినేటెడ్ పదవుల ఆశావహులు కలిశారు. ఈ సందర్భంగా తమ తమ బయోడేటాలు మంత్రికి ఆశావాహులు అందజేశారు. పార్టీ కోసం కష్టపడిన వారి సేవల్ని గుర్తుపెట్టుకుని అందరికీ న్యాయం చేస్తానని లోకేష్ వారికి హామీ ఇచ్చారు. అనంతరం ఆయన అసెంబ్లీ లాబీలో మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. తన దగ్గర రెడ్ బుక్ ఉందని తానే దాదాపు 90 బహిరంగ సభల్లో చెప్పానన్నారు. తప్పు చేసిన వారందరి పేర్లు రెడ్ బుక్‌లో చేర్చి చట్ట ప్రకారం శిక్షిస్తామని చేసిన ప్రకటనకు కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు. జగన్ చెప్పే అసత్యాలేవో అసెంబ్లీకి వచ్చి చెప్తే వాస్తవాలు తాము వివరిస్తాం కదా అని అన్నారు.

### పాలిట్రిక్స్

ప్రగతి పథం అంటారు
ప్రగల్భాలు పలుకుతారు,
పక్కకెళ్ళి జూస్తేనేమో
'ఉత్తుత్తి' కోతలంటారు !

నాయకుల మాటలన్ని
నీటి మూటలేనని తెలిసీ ,
గెలిపిస్తం 'ఓటేసి' మరీ
ఆశలతో అలిసి సొలిసీ

- న్యాలకంటి నారాయణ
9346200066

## ఫైర్‌మెన్ ఉద్యోగులకు శుభాకాంక్షలు..

- ఉద్యోగాలు అందించి నిరుద్యోగులకు విశ్వాసం కల్పిస్తున్నాం
- తెలంగాణ యువతకు ప్రభుత్వం అండగా ఉంటుంది
- ప్రభుత్వ ఖాళీల భర్తీకి తోణ చర్యలు
- ఫైర్‌మెన్ పాసింగ్ ఔట్ పరేడ్‌లో సీఎం రేవంత్

హైదరాబాద్, (ప్రజా మంటలు): ఏ ఆకాంక్షతో యువత తెలంగాణ పోరాటంలో పాల్గొన్నారో.. ఆ ఆకాంక్షను గత ప్రభుత్వం నెరవేర్చలేదని సిఎం రేవంత్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేర్చేందుకు ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేశామన్నారు. తెలంగాణ విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖలో భర్తీ అయిన 483 మంది ఫైర్‌మెన్ అభ్యర్థులు శిక్షణ పూర్తి చేసుకున్నారు. తెలంగాణ విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో వీరంతా నాలుగు నెలలుగా తీసుకుంటున్న శిక్షణ పూర్తయింది. ఈ క్రమంలోనే అభ్యర్థుల పాసింగ్ అవుట్ పరేడ్ జరిగింది. ఈ కార్యక్రమా నికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఫైర్ మెన్ శిక్షణ పూర్తి చేసుకున్న యువకులకు శుభాకాంక్షలు



తెలిపారు. శిక్షణ పూర్తిచేసుకున్న మిమ్మల్ని చూసి మీ తల్లిదండ్రులు గుండెలనిండా సంతోషిస్తున్నారని అన్నారు. సమాజాన్ని కాపాడాలన్న ఉద్దేశంతో ముందుకు వచ్చిన మీ అందరినీ అభినందిస్తున్నానని రేవంత్ అన్నారు. తమ ప్రభుత్వం ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ముందుకు వెళుతోందన్నారు. అందులో భాగంగానే విద్య, వ్యవసాయానికి బడ్జెట్ లో అత్యధిక నిధులు కేటాయించామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఆలోచనలకు అనుగుణంగా విద్య, వైద్యానికి బడ్జెట్ లో ప్రాధాన్యతనిచ్చామని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తారీఖు జీతం అందించి మిగతా 2లో..


## కేసీఆర్‌ను బద్నాం చేసేందుకే

- కాళేశ్వరం పంపులు ఆన్‌చేస్తారా.. మమ్మల్నే చేయమంటారా!
- రైతులతో కలిసి మేమే చేస్తాం - కేసీఆర్‌ను బద్నాం చేసేందుకే కాంగ్రెస్ డ్రామాలు
- రోజుకు 2 టీఎంసీలు ఎత్తిపోసే అవకాశం
- ప్రాజెక్టులను నీటితో నింపితే కరువుండదు:కేటీఆర్



2లో..

## ప్రజా నాడి




## గాజాలో చిన్నారులకు పోలియో ముప్పు..!

- మురుగునీటిలో వైరస్ అవశేషాలు
- ప్రపంచ ఆరోగ్యసంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధానోమ్ ఆందోళన



జెనీవా (ప్రజా మంటలు): ఇజ్రాయెల్ యుద్ధంతో గాజాలో దారుణ పరిస్థితులు నెలకొన్నట్లు పలు అంతర్జాతీయ నివేదికలు వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా అక్కడి ఆరోగ్య వ్యవస్థ దారుణంగా తయారైన నేపథ్యంలో అనేక వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే స్థానిక మురుగునీటి నమూనాల్లో పోలియో కారక వైరస్ అవశేషాలు గుర్తించారు. దీంతో వ్యాధి నిరోధక చర్యలకు ఉపక్రమించిన డబ్ల్యూహెచ్‌వో అక్కడి చిన్నారులకు 10లక్షల టీకాలను పంపిణీ చేసేందుకు సిద్ధమైంది. ”ఇప్పటివరకు ఇక్కడ పోలియో కేసు నమోదు కాలేదు. తక్షణమే చర్యలు తీసుకోకపోతే వేలాది మంది చిన్నారులు ఈ వ్యాధి బారిన పడేందుకు మరెంతో సమయం లేదు” మిగతా 2లో..

## ఎల్ఆర్ఎస్ అమలుకు కొత్త జిల్లాల వారీగా ప్రత్యేక బృందాలు

- రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో 39 లక్షల దరఖాస్తులు
- వీలైనంత వేగంగా పరిష్కరించాలి
- అధికారులను ఆదేశించిన డిప్యూటీ సీఎం భట్టి
- హాజరైన పొంగులేటి

హైదరాబాద్, (ప్రజా మంటలు): లే అవుట్ క్రమబద్ధీకరణ పథకం(ఎల్ఆర్ఎస్) అమలు కోసం కొత్త జిల్లాల వారీగా బృందాలు ఏర్పాటు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ అమలుపై సచివాయలంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి సమీక్ష నిర్వహించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా మిగతా 2లో..



## జీవో 317తో నష్టపోయిన ఉద్యోగుల వివరాలు ఇవ్వాలి

**- కేబినెట్ సబ్ కమిటీ**

హైదరాబాద్, (ప్రజా మంటలు): జీవో 317 వల్ల నష్టపోయిన ఉద్యోగులను గుర్తించి వారి వివరాలను వీలైనంత త్వరగా ఇవ్వాలని అధికారులను మంత్రివర్గ ఉపసంఘం ఆదేశించింది. జీవో 317పై సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘం ఛైర్మన్ దామోదర రాజనర్సింహ అధ్యక్షతన సభ్యులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఇవాళ మరికొన్ని శాఖల నివేదికలు సమర్పించగా.. మరిన్ని విభాగాల నుంచి పూర్తి వివరాలు అందలేదని కేబినెట్ సబ్ కమిటీ తెలిపింది. వెబ్‌సైట్ ద్వారా అందిన దరఖాస్తుల్లో సుమారు 30 నుంచి 40శాతం పునరావృతమైనట్టు కమిటీ గుర్తించింది. అన్యాయం జరిగిన వారికి న్యాయం చేయాలన్న ప్రభుత్వ ప్రయత్నాలను ఉపయోగించుకొని కొందరు సొంత జిల్లాలకు వెళ్లేందుకు తప్పుడు ప్రయత్నాలు చేస్తున్నట్టు అధికారులు కమిటీ దృష్టికి తెచ్చారు. నష్టపోయిన వారి వివరాలు మాత్రమే గుర్తించి నివేదిక ఇవ్వాలని అధికారులకు సబ్ కమిటీ స్పష్టం చేసింది. సమావేశంలో వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు, కమిషనర్లు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# ధరణి సమస్యలకు శాశ్వత పరిష్కారం

ఎలాంటి మార్పు లేకుండా గత రిజర్వేషన్లలే కొనసాగించాలని, ఆగష్టు నెలలో ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సమావేశంలో పంచా యితీరాజ్ శాఖ మంత్రి సీతక్కతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల పెంపుపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి వారం రోజుల క్రితం ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ల అమలు, రాబోయే ఎన్నికల్లో వాటి పెంపునకు సంబంధించిన అంశాలను వెల్లడించాలని అధికారులకు సీఎం సూచించారు. గత పంచాయతీ ఎన్నికల్లో అనుసరించిన విధానం, రానున్న పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధమవుతున్న తీరును రేవంత్‌కు అధికారులు వివరించారు. ఇప్పటికే కులగణనకు ఆమోదం తెలిపినందున, దాని ఆధారంగా పంచాయతీ ఎన్నికలకుశాశ్వత పరిష్కారం దక్కేలా చూడాలని అధికారులకు సూచించారు. ధరణి సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని, సవరణలపై కొత్త సమస్యలు తలెత్త కుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సవరణలపై ప్రజాభిప్రాయం పరిగణనలోకి తీసుకోవాలని, అఖిలపక్ష సమావేశం నిర్వహించి అభిప్రాయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజల అభిప్రాయాలు, సూచనల ఆధారంగా సమగ్ర చట్టం రూపొందించాలని, అవసరమైతే అసెంబ్లీలోనూ చర్చ పెడదామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ధరణిపై సచివాలయంలో సిఎం రేవంత్ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ధరణి సమస్యల పరిష్కారం దిశగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్షలో పలువురు మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.ధరణిలో సమస్యలు, మార్పులు-చేర్పులు ఇతర అంశాలపై చర్చించిన సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ధరణి పోర్టల్ విషయంలో రైతులు నానా ఇబ్బందులు పడిన విషయం తెలిసిందే. అయితే కాంగ్రెస్ ప్రభుత్వంలో అలాంటివేమి ఉండకూడదని భావించిన రేవంత్.. శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపడుతున్నారు. సవరణలపై ప్రజాభిప్రాయం పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. అఖిలపక్ష సమావేశం నిర్వహించి అభిప్రాయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి వివరించారు. ప్రజల అభిప్రాయాలు, సూచనల ఆధారంగా సమగ్ర చట్టం రూపొందించాలని సూచించారు. అవసరమైతే అసెంబ్లీలోనూ చర్చ పెడదామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ధరణిపై కీలకంగా చర్చించిన ఈ సమావేశంలో మంత్రి పొంగులేటి, ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, జానారెడ్డి, ధరణి కమిటీ సభ్యులు కోదండ రెడ్డి, సునీల్, సీఎస్ శాంతి కుమారి పాల్గొన్నారు.

## ఫైర్‌మెన్ ఉద్యోగులకు శుభాకాంక్షలు..

ఉద్యోగులకు ప్రభుత్వం పై విశ్వాసం కల్పించామని రేవంత్ తెలిపారు. 90 రోజుల్లో మరో 30 వేల ఉద్యోగాలను భర్తీ చేయబోతున్నామన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది తిరగకముందే 60 వేలకు పైగా ఉద్యోగాలు అందించి నిరుద్యోగుల్లో విశ్వాసం కల్పిస్తున్నామ న్నారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తూ ముందుకెళతామన్నారు. నిరుద్యోగులకు, విద్యార్థులకు ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ఒక సూచన చేశారు. వారికి ఏవైనా సమస్యలు ఉంటే మంత్రులు, ఎమ్మెల్యేలకు విన్నవించాలని రేవంత్ తెలిపారు. మీ సమస్యలను పరిష్కరించేందుకు మీ రేవంతన్నగా మీకు ఎప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలో తెలంగాణ ఫైర్ సర్వీసెస్ అండ్ సివిల్ డిఫెన్స్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ లో ఫైర్‌మెన్ పాసింగ్ అవుట్ పరేడ్ కు ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రి శ్రీధర్ బాబు,ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## గాజాలో చిన్నారులకు పోలియో ముప్పు..!

అని ప్రపంచ ఆరోగ్యసంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధానోమ్ పేర్కొన్నారు. యుద్ధం కారణంగా గడిచిన తొమ్మిది నెలలుగా వ్యాక్సిన్ పంపిణీకి ఆటంకాలు ఎదురవుతున్నాయని.. దీంతో ఐదేళ్లలోపు చిన్నారులకు ఈ వ్యాధి ముప్పు అధికంగా ఉందన్నారు. రెండేళ్లలోపు శిశువులకు మరింత ప్రమాదకరంగా మారిందన్నారు.పోలియోమైలిటిస్ వైరస్ కారణంగా సంభవించే ఈ వ్యాధి.. నాడీ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. అయితే, ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో వ్యాక్సిన్ పంపిణీ చేపట్టడంతో కేసుల సంఖ్య 99శాతం తగ్గిపోయాయి. అయితే, ఇటీవల గాజాలో నెలకొన్న పరిస్థితులతో అక్కడి చిన్నారులకు పోలియో ముప్పుతోపాటు హెపటైటిస్ ఏ కేసుల సంఖ్య భారీగా పెరుగుతోందని ఐరాస ఇటీవల ఆందోళన వ్యక్తం చేసింది.

## ఎల్‌ఆర్‌ఎస్ అమలుకు కొత్త జిల్లాల వారీగా ప్రత్యేక బృందాలు

అమలు చేయాలని ఉపముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఎల్‌ఆర్‌ఎస్ విధివిధానాల కసరత్తుపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా 39 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వీలైనంత వేగంగా పరిష్కరించాలన్నారు. జిల్లాల వారీగా బృందాలు ఏర్పాటు చేయాలని, సిబ్బంది కొరత ఉంటే ఇతర శాఖల నుంచి డిప్యుటేషన్‌పై తీసుకోవాలని సూచించారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి రామకృష్ణారావు, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల, శాఖల ముఖ్యకార్యదర్శులు నవీన్ మిత్తల్, జ్యోతి బుద్ధ ప్రకాష్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, గృహనిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి వీపీ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోస్థానిక ఎన్నికలు

వెళితే ఎలా ఉంటుందని, అందుకు ఎంత సమయం తీసుకుంటా రని అధికారులను సీఎం ప్రశ్నించారు.కర్ణాటకలో 2015లో, బీహార్‌లో 2023లో కుల గణన చేశారని, ఆంధ్రప్రదేశ్‌లో కులగణన చేసినా వివరాలు ఇంకా బయట పెట్టలేదని అధికారులు వివరించారు. 2011లో కేంద్ర ప్రభుత్వం అనుసరించిన కులగణన ఫార్మాట్ 53 కాలమ్స్‌తో ఉన్నదని, దానికి మరో మూడు కాలమ్స్ జోడించి కులగణన చేపడితే కనీసం అయిదున్నర నెలల సమయం పడుతుందని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల పెంపుతో పాటు స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు ఆగిపోకుండా త్వరగా ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన ప్రణాళిక సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. ఈ సమావేశంలో రిజర్వేషన్ల పెంపు అంశంపై సుదీర్ఘ చర్చ సాగింది. మొత్తానికి ఈ పరిణామాల నేపథ్యంలో గత ఎన్నికల్లో కేటాయించిన రిజర్వేషన్ల ప్రకారమే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం.

# సత్వరమే పెద్దవాగు మరమ్మత్తులు

### ఈ సీజన్లోనే నీళ్లు ఇచ్చేలా ప్రణాళికలు

### అధికారులను ఆదేశించిన మంత్రి తుమ్మల



హైదరాబాద్, (ప్రజా మంటలు): పెద్దవాగు ప్రాజెక్టు ఆయకట్ట మరమ్మత్తు పనులు సత్వరమే చేపట్టాలని ఇరిగేషన్ అధికారులకు రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఆదేశించారు. ఈ వానాకాలంలోనే రైతులకు సరిపడ సాగునీరు అందే విధంగా యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని మరమ్మత్తులు కోసం ఎస్టిమేట్స్ సిద్ధం చేయాలని సూచించారు. ప్రాజెక్టు తాత్కాలిక మరమ్మత్తులు, బండ్ ఫార్మేషన్ అప్రోచ్ కెనాల్ పనులు కోసం అడిగినే వెంటనే స్పందించి సీఎం రేవంత రెడ్డి , నీరు పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి నిధులు మంజూరు చేసిన్నట్లుగా ఆయన తెలిపారు. రూ. 3 కోట్ల 50 లక్షలతో ఎస్టిమేట్స్ సిద్ధం చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. ఈ సీజన్ లోనే ప్రాజెక్ట్ తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి ఆయకట్టు కింద రైతుల పంటలకు సాగునీరు ఇవ్వాలని ఇరిగేషన్ అధికారులకు మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. పెద్దవాగు ప్రాజెక్ట్ మరమ్మత్తు పనులు కోసం వెంటనే స్పందించి నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# తగ్గుతున్న బంగారం ధరలు

**బడ్జెట్ తరవాత ఐదువేల వరకు తగ్గింపు**

**కొనుగోళ్లు పెరిగాయంటున్న వ్యాపారులు**

న్యూఢిల్లీ,జూలై26 (ప్రజా మంటలు): దేశీయంగా బంగారం ధరలు భారీగా తగ్గుముఖం పట్టడంతో కొనుగోళ్లు కూడా పెరుగుతున్నాయి. కస్టమ్స్ డ్యూటీ తగ్గింపు తర్వాత ఆభరణాల కొనుగోలుకు ఒక్కసారిగా డిమాండ్ పెరిగింది. దీపావళి, దంతేరస్ వంటి పండగలు, వివాహాది శు భకార్యాలు ముందుండడంతో ఆభరణాల కొనుగోలుకు డిమాండ్ పెరిగినట్లు వర్తకులు చెబుతున్నారు. సాధారణ రోజులతో పోలిస్తే సుమారు 20 శాతం మేర డిమాండ్ పెరిగినట్లు పేర్కొంటున్నారు. ఎప్పటినుంచో బంగారం కొనాలనుకుంటున్నవారంతా ఇప్పుడు తమ కలను సాకారం చేసుకుంటున్నారని వర్తకులు చెబుతున్నారు. అయితే, ఒకేసారి డిమాండ్ పెరిగితే ప్రభుత్వం ఎక్కడ మళ్లీ సుంకాన్ని పెంచుతుందోనన్న భయాలూ కొందరు వర్తకుల్లో నెలకొనడం గమనార్హం. బడ్జెట్ తర్వాత స్థానిక మార్కెట్‌లో 10 గ్రాముల పసిడి ధర దాదాపు రూ.5 వేల మేర దిగొచ్చింది. కస్టమ్స్ సుంకాన్ని భారీగా తగ్గించడమే దీనికి ప్రధాన కారణం. దీంతో నగల దుకాణాల్లో ఒక్కసారిగా రద్దీ పెరిగింది. మరికొన్ని రోజుల్లో పండగల సీజన్ ప్రారంభం కానున్నవేళ బంగారాన్ని కొనుగోలు చేసేందుకు జనం పోటీపడుతున్నారు. బంగారం ధర భారీగా తగ్గిన నేపథ్యంలో బంగారంలో పెట్టుబడులు పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. బంగారంపై కస్టమ్స్ డ్యూటీని 15 శాతం నుంచి 6 శాతానికి తగ్గించడంతో దిగుమతి భారం తగ్గింది. పసిడి అక్రమరవాణాను అరికట్టేందుకు సుంకం తగ్గించాలన్న డిమాండ్ ఎప్పటినుంచో ఉంది. ఈ నేపథ్యంలో సుంకాన్ని తగ్గించడంతో సుమారు కిలోకు రూ.3.90 లక్షల వరకు ధర తగ్గడం గమనార్హం. బ్జడెట్ తర్వాత 10 గ్రాముల బంగారం మీద రూ.5 వేలు మేర తగ్గింది. అటు వెండి కిలోకు రూ.7 వేల వరకు తగ్గి ప్రస్తుతం రూ.84 వేలు పలుకుతోంది. ధర తగ్గడం వల్ల రిటైల్ ఇన్వెస్టర్ల నుంచి బంగారంపై పెట్టుబడులు పెరిగే అవకాశం ఉందని నిపుణులు పేర్కొన్నారు.

# కేసీఆర్‌ను బద్నాం చేసేందుకే

హైదరాబాద్, (ప్రజా మంటలు): వచ్చే నెల 2వ తేదీలోపు కాళేశ్వరం పరిధిలోని జలాశయాల్లో నీటిని నింపాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే 50 వేల మంది రైతులతో వచ్చి తామే పంప్‌హౌస్‌లు ఆన్ చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ బీడు భూములను నీళ్లు అందిస్తామని స్పష్టం చేశారు. రాజకీయాల కోసం ప్రజలు, రైతులను ఇబ్బందులు పెట్టొద్దన్నారు. కేవలం రాజకీయ కక్షతో, కేసీఆర్‌ను బద్నాం చేయాలనే తలంపుతో పంపులను ఆన్ చేయడం లేదని విమర్శించారు. అసెంబ్లీ సమావేశాల్లోపు కాళేశ్వరం పంప్‌హౌస్‌లు ఆన్ చేయాలన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి కన్నెపల్లి లక్ష్మి పంప్ హౌస్‌ను కేటీఆర్ పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ కల్పతరువన్నారు. కేసీఆర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులం ప్రాజెక్టును పరిశీలించామని చెప్పారు. 'దేశ చరిత్రలో ఏ ప్రభుత్వం చేయనంత వేగంగా కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ నిర్మించారు. తెలంగాణలో కరువు అనే మాట వినపడొద్దని ఈ ప్రాజెక్టును నిర్మించారు. బీఆర్ఎస్ పాలనలో ఎప్పుడూ నీటి సమస్య లేదు. గతంలో నీటి సమస్య ఉండేదని రాష్ట్ర ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తున్నది. ఈ ప్రభుత్వం పంటల సాగు కోసం నీరు ఇచ్చే పరిస్థితి లేదు. శ్రీరాంసాగర్‌లో నీళ్లు లేవు, ఎల్ఎండీలో 5 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. మిడ్ మానేరులోనూ 5 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. శ్రీరాంసాగర్ సామర్థం 90 టీఎంసీలు అయితే ఇప్పుడు 25 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టుతో కరువు ప్రాంతాలకు సాగునీరు అందుతుంది. హైదరాబాద్‌కు కూడా మంచినీళ్లు అందించొచ్చు. 15 టీఎంసీలతో కొండ పోచమ్మ సాగర్ కట్టుకున్నం. 50 టీఎంసీలతో మల్లన్న సాగర్ కట్టుకున్నం. లక్ష్మి పంప్‌హౌస్ నుంచి నీటిని ఎత్తిపోయవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో మూడు రోజులకు ఒకసారి తాగునీరు అందిస్తున్నారు. పది లక్షల క్యూసెక్కుల నీరు వృధాగా కిందకు పోతున్నాయి. కాళేశ్వంరం దగ్గర గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్నది. రిజర్వాయర్లు మాత్రం గొంతెండి ఎడారిలాగా మారాయని అన్నారు. ఇంత గొప్ప సిస్టమ్ రూపొందించడం మరొకరి వల్ల కాదు. 17 పంపులు రెడీగా ఉన్నాయి. రోజుకు 2 టీఎంసీలు ఎత్తిపోయొచ్చు. రాజకీయ పరమైన నిర్ణయం వల్లే నీటిని ఎత్తిపోయడంలేదు. ప్రభుత్వం తలచుకుంటే 18 లక్షల ఎకరాలకు నీళ్లివ్వొచ్చు. నీళ్లు సముద్రంలోకి వృధాగా పోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. బస్వాపూర్, కొండపోచమ్మ, రంగనాయకసాగర్, మల్లన్న సాగర్ రైతులు నీటికోసం ఎదురుచూస్తున్నారు. తుంగతుర్తి, కోదాడ, సూర్యాపేట వరకు రైతులు కాళేశ్వర జలాల కోసం ఎదురుచూస్తున్నరు. ఆరు నెలలు రాజకీయం చేద్దాం.. నాలుగున్నరేండ్లు ప్రజల కోసం కష్టపడి పనిచేద్దామని అన్నారు. నీటిని లిఫ్ట్ చేస్తే రెండు రోజుల్లో మిడ్ మానేరుకు చేరుకుంటాయి. కొండపోచమ్మ, మల్లన్నసాగర్, రంగనాయకసాగర్, అన్నపూర్ణ రిజర్వాయర్లు నింపొచ్చు. మిడ్‌మానేరు గత ఐదారేండ్లు నిండుగా ఉంది. ఇప్పుడు ఎడారిగా మారింది. పంప్‌హౌస్‌లపై ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలి. కేసీఆర్‌ను బద్నాం చేసేందుకు కాంగ్రెస్ చిల్లర ప్రయత్నాలు చేస్తున్నది. ప్రజలకు ఈ విషయాలన్నీ అర్థమైపోయినయి. రైతుల పక్షాన అసెంబ్లీలో చర్చకు డిమాండ్ చేస్తం. కాళేశ్వరంలో పరిధిలో రిజర్వాయర్లలో నీటిని నింపడానికి ప్రభుత్వానికి ఆగస్టు 2 వరకు గడువిస్తున్నాం. సర్కార్ స్పందించకపోతే 50 వేల రైతులతో తామే పంపులు ఆన్ చేస్తం. తెలంగాణ బీడు భూములకు నీళ్లు అందిస్తం. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని అసెంబ్లీలో నిలదీస్తం. రాజకీయాల కోసం ప్రజలు, రైతులను ఇబ్బందులు పెట్టొద్దు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అని ప్రపంచమంతా గుర్తించింది. ఎందరో మేధావులు కాళేశ్వరం గొప్పతనాన్ని ప్రశంసించారు. చిన్న సమస్య తలెత్తితే ప్రాజెక్టుపై విషప్రచారం చేస్తున్నారు. మహారాష్ట్రతో ఒప్పందం చేసుకుని అద్భుతమైన ప్రాజెక్టును నిర్మించాం. అన్నారం, సుందిళ్లపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేసింది. గ్రౌడింగ్ అనేది నిరంతరం ప్రక్రియ, 2020లోనూ చేశామని ఇంజినీర్లు చెప్పారు. రైతుల



మీద కాంగ్రెస్ రాజకీయాలు బంద్ చేయాలి. కేసీఆర్ ఇంతగొప్ప ప్రాజెక్టును నిర్మిస్తే వాడుకునే తెలివి కాంగ్రెస్‌కు లేదు.' అని కేటీఆర్ విమర్శించారు. న్నెపల్లిలో నీటి లభ్యత ఎక్కువ అని కేసీఆర్ గుర్తించారని, అందుకే అక్కడ పంప్ హౌస్ కట్టారని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. సమైక్య పాలకులు ప్రాణహిత కలిసిన తర్వాత గోదావరిపై ఎక్కడా ప్రాజెక్టు కట్టలేదని విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజీలో చిన్న లోపం.. ప్రపంచంలో ఎక్కడైనా జరుగుతాయన్నారు. ఆ చిన్న లోపాన్ని అడ్డంపెట్టుకుని కాంగ్రెస్, బీజేపీ తప్పుడు ప్రచారం చేశాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. రెండున్నర వేల క్యూసెక్కుల నీళ్లు వస్తే ఒక మోటర్ ఆన్ చేయొచ్చని తెలిపారు. నీటిని ఎత్తిపోస్తే చివరి సూర్యాపేట, డోర్నకల్ వరకు నీళ్లు అందించవచ్చని చెప్పారు. కేసీఆర్‌ను బద్నాం చేసి బతకాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ఆలోచన అన్ి÷ర్ అయ్యారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి రైతుల నోట్లో మట్టి కొట్టారని విమర్శించారు. ఉద్దేశపూర్వకంగానే నీటి ఎత్తిపోతను ఆపారని ఆరోపించారు. ఎల్ఎండీ, మిడ్ మానేరులో టీఎంసీలకు పైగా నీళ్లుండేవని, ఇప్పుడు అసలు నీటి జాడే లేదని మాజీ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కాళేశ్వరం నుంచి ప్రభుత్వం వెంటనే నీటిని ఎత్తిపోయాలని డిమాండ్ చేశారు. కెటిఆర్ వెంట సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, సత్యవతి రాథోడ్, వేముల ప్రశాంత్ రెడ్డి, జగదీశ్ రెడ్డి, మల్లారెడ్డి, కౌశిక్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మేడిగడ్డలో నీటి నిలువ చేస్తే మిగతా బ్యారేజీలకు ముప్పు

అన్ని పంపులను పూర్తి స్థాయిలో రన్ చేస్తే కరెంటు బిల్లే రూ.10వేల కోట్లు అవుతుంది. ప్రాజెక్టు పూర్తయి అన్ని మోటార్లు రన్ చేస్తే ఈ వ్యయం ఇంకా పెరిగే అవకాశముంది. ఈ ప్రాజెక్టు కోసం అధిక వడ్డీతో రుణాలు తీసుకున్నారు. ఏడాదికి కాళేశ్వరంపై రూ.15వేలకోట్లు ఖర్చు చేయాల్సి వస్తుంది. దాదాపు రూ.94 వేల కోట్లు ఖర్చు చేస్తే కాళేశ్వరం కింద కేవలం 93 వేల ఎకరాలు మాత్రమే కొత్త ఆయకట్టు సాగులోకి వచ్చిందని అన్నారు. హైదరాబాద్ జలసౌధలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మేడిగడ్డపై కాంగ్రెస్ కుట్ర చేసిందని భారాస ఆరోపిస్తోంది. మేడిగడ్డ మొదలుపెట్టినప్పుడు, కూలినప్పుడు కూడా భారాస ప్రభుత్వమే అధికారంలో ఉంది. మేడిగడ్డలో పిల్లర్లు 6 అడుగులు లోపలికి కుంగాయి. నాసిరకంగా నిర్మించడం వల్లే బ్యారేజీ కుగిందని ఎన్డీఎస్ఏ స్పష్టం చేసింది. ఎన్డీఎస్ఏ నివేదికపైనా భారాస ఆరోపణలు చేస్తోంది. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీని కేంద్ర చట్టం ద్వారా ఏర్పాటు చేశారు. అక్టోబరు 21న బ్యారేజీ కుగింది.. మా ప్రభుత్వం ఏర్పడింది డిసెంబరులో. మేడిగడ్డ వద్ద ఎవరో బాంబులు పెట్టినట్టు ఎఫ్ఐఆర్ కూడా్ ÷ల్ చేశారు. బ్యారేజీ కుంగినా కేసీఆర్ నోరు మెదపలేదు. ఎన్డీఎస్ఏ సలహా, సూచనల మేరకే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీ గేట్లు తెరిచాం. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి రెండ్రోజుల్లో పంపింగ్ ప్రారంభిస్తాం. ఎల్లంపల్లి నుంచి పంపింగ్ మొదలుపెట్టి మిడ్ మానేరుకు నీటిని తరలిస్తామన్నారు. మేడిగడ్డ బ్యారేజీలో పూర్తి సామర్థ్యంతో పంపింగ్ చేయాలని భారాస చెబుతోంది. ఏదైనా ప్రమాదం జరిగితే మేడిగడ్డ సమీపంలోని 44 గ్రామాలు కొట్టుకుపోతాయి. భద్రాచలం కూడా పూర్తిగా కొట్టుకుపోతుంది. మేడిగడ్డ కుంగినప్పుడు భారాస ప్రభుత్వమే నీళ్లను కిందకు వదిలింది. ఇప్పుడేమో మేడిగడ్డ నుంచి నీళ్లు పంపింగ్ చేయాలని కోరుతోంది. డీపీఆర్‌లోని అంశాలను గత భారాస ప్రభుత్వం పట్టించుకోలేదు. సెంట్రల్ డిజైన్ సంస్థ



ప్రకారం నిర్మాణం జరగలేదు. ఒక వ్యక్తి ఆలోచనల ప్రకారం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారు. స్వతంత్ర భారత చరిత్రలో ఇంత ఘోర తప్పిదం ఎవరూ చేసి ఉండరని, అందుకు ప్రజలకు కేసీఆర్, కేటీఆర్ క్షమాపణ చెప్పాలని అన్నారు. ప్రాజెక్టుల పేరుతో భారాస నేతలు విహార యాత్ర చేస్తున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం అధిక వడ్డీతో మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రుణాలు తీసుకున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. ప్రాజెక్టల విషయంలో గత కొన్ని రోజులుగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య పెద్ద మాటల యుద్ధమే నడుస్తోంది. ఓ వైపు మీడియా ముందుకొచ్చి బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతుంటే.. ఇందుకు కౌంటర్‌గా మంత్రులు మీడియా, సోషల్ మీడియా వేదికగా ఓ రేంజ్‌లో ఇచ్చిపడేస్తున్నారు. తాజాగా కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై శుక్రవారం మంత్రి ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కాళేశ్వరం వ్యయం రూ.38,500 కోట్ల నుంచి రూ.80 వేల కోట్లకు పెంచారని మండిపడ్డారు. కాగ్ ప్రకారం కాళేశ్వరం పూర్తి కావాలంటే రూ.1.47 లక్షల కోట్లు కావాలని స్పష్టం చేశారు. ప్రాజెక్టు రన్నింగ్ కాస్ట్ కూడా చాలా ఎక్కువని తెలిపారు. 93 వేల ఎకరాల ఆయకట్టు కోసం రూ.94 వేల కోట్లు ఖర్చే చేశారని అన్నారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇరిగేషన్‌కు రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు పెట్టారన్నారు. ఎక్కువ ఖర్చయితే.. ఎక్కువ కమిషన్లు వస్తాయని ఇలా చేశారని విమర్శించారు. ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టును నిలిపేశారని మంత్రి ఉత్తమ్ ఫైర్ అయ్యారు. అక్టోబర్ 21వ తేదీన బ్యారేజీ కుంగిందని.. .కాంగ్రెస్ డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిందని గుర్తుచేశారు. మేడిగడ్డ దగ్గర ఎవరో బాంబులు పెట్టినట్లు కేసు ఫైల్ చేశారని చెప్పారు. బ్యారేజీ కుంగినా మాజీ సీఎం కేసీఆర్ నోరు మెదపలేదని మండిపడ్డారు. ఎన్డీఎస్ఏ సలహా మేరకు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల గేట్లు తెరిచామని వివరించారు. మేడిగడ్డ కుంగినప్పుడు గత ప్రభుత్వమే నీళ్లను వదిలిందని తెలిపారు. డీపీఆర్‌లోని అంశాలను గత కేసీఆర్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. తప్పులు చేసినందుకు ప్రజలకు బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్ క్షమాపణలు చెప్పాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.

# భగవంతుని సేవలో అందరం పాలుపంచుకుందాం...

## దేవదేవుని ఆశీస్సులు రాష్ట్రంపై మెండుగా ఉండాలి...

## చంద్రబాబు సారధ్యంలో సుభిక్ష ష్ట్రంగా రూపొందాలి...

## టీటీడీ నిత్యాన్నదాన పథకానికి కూరగాయల అందజేత

## దాతలను అభినందించిన మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు



విజయవాడ,జూలై26(ఆర్ఎన్ఎ):
సమాజంలో వివిధ వర్గాల వారు భగవంతుని అనుగ్రహం కోసం చేస్తున్న ఆరాధనతో సమానమైన సంతృప్తి లక్షలాది మందికి అన్న ప్రసాదం అందిస్తున్న స్వామివారి నిత్య అన్నదాన పథకానికి కూరగాయలు అందించడంలో కూడా ఉంటుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు అన్నారు. రాజీవ్ గాంధీ హోల్సేల్ కూరగాయల వర్తక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కరెన్సీ నగర్ లోని క్యాంపు కార్యాలయం వద్ద నుంచి బయలుదేరిన వాహనానికి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో అధికారం చేపట్టిన ఎన్డీఏ కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంపై దేవ దేవుని ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో
రాష్ట్రంలో ప్రజానీకం సుఖ సంతోషాలతో జీవించేలా వెంకటేశ్వర స్వామి కరుణాకటాక్షాలు పొందేలా సుపరిపాలన అందించేందుకు ముఖ్యమంత్రి చేస్తున్న ప్రతి పనిలోనూ భగవంతుని ఆశీస్సులు మెండుగా ఉంటాయన్నారు. పదిమంది మేలు కోసం పనిచేసే ప్రతి ఒక్కరిపై భగవంతుడు అనుగ్రహం ఉంటుందన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ప్రాణాలను కాపాడింది కూడా వెంకటేశ్వరుడేనని గుర్తు చేశారు. అంతటి మహిమాన్వితమైన దేవుని సన్నిధిలో లక్షలాది మందికి నిత్యాన్నదానం నిర్వహిస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి అందిస్తున్న సేవలలో రాష్ట్రంలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని అభిలషించారు. భక్తులు స్వామివారి ప్రసాదాన్ని సాక్షాత్తు శ్రీ వెంకటేశ్వరస్వామి వారే భక్తుల కోసం పంపినట్టుగా భావించే స్థలంలో ఆహారం స్వీకరించేందుకు ప్రతి భక్తుడు ఇష్టపడతారన్నారు.టువంటి సేవలకు సహాయ సహకారం అందిస్తున్న సత్యదేవ వెజిటబుల్స్ నిర్వాహకులను అభినందించారు.
ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేందుకు ఎంతోమంది దాతలు తనతో కలిసి రావడం భగవదనుగ్రహమేనన్నారు. లక్షలాది మందికి ప్రతిరోజు ఆహారాన్ని అందించడం ఎంతో కష్టమైన సేవ అని, అటువంటి సేవలో తమలాంటి స్వామి వారి భక్తులు కూడా పాల్గొనేందుకు అవకాశం కల్పించిన తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ బృహత్కార్యక్రమంలో అయ్యప్ప ట్రావెల్స్ అధినేత చిట్టిబాబు, మండవ శ్రీనివాస్, బి. దుర్గాప్రసాద్, ఆర్. సోమేశ్వరరావు, శీలంశెట్టి చిన్న, వర్రె అప్పారావు, ద్వారకానాథ్, మేడిచర్ల వెంకట్రావు దితరులతో సహా పలువురు ధార్మిక, వాణిజ్య రంగ ప్రముఖులు పాల్గొన్నారు.

# రైతాంగాన్ని ఆదుకునేలా బడ్జెట్

## హైదరాబాద్‌ను అభివృద్ధి చేసుకునేలా కేటాయింపులు

## కెసిఆర్ హయాంలో ఇలా ఎప్పుడైనా చూశామా

## బడ్జెట్‌పై విమర్శలను తిప్పికొట్టిన జగ్గారెడ్డి

హైదరాబాద్,జూలై26(ఆర్ఎన్ఎ):
తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ అద్భుతంగా, అభివృద్ధిని సాధించేదిగా, రైతాంగాన్ని ఆదుకునేదిగా ఉందని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. అలాగే రాజధాని హైదరాబాద్ అభివృద్ధిపై ఇంతగా గతంలో ఎవరు కూడా దృష్టి పెట్టలేదని అన్నారు. అయితే బీఆర్ఎస్ చీఫ్, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై హస్తం నేతలు మండిపడుతున్నారు. గత బీఆర్ఎస్ సర్కార్ హయాంలో హైదరాబాద్‌కు ఎన్ని నిధులు ఇచ్చారంటూ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం నాడు గాంధీభవన్‌లో జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ అసెంబ్లీ నిన్న కాంగ్రెస్ సర్కార్ ప్రజా బడ్జెట్ ప్రవేశపెట్టిందని అన్నారు. బడ్జెట్ లోహైదరాబాద్‌కు భారీ నిధులు కేటాయించారన్నారు. హైదరాబాద్ సేఫ్‌గా ఉండాలని కోరుతూ నిధులు ఇచ్చారని తెలిపారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీలే, వాటర్ బోర్డు, మెట్రోలకు, హైడ్రాకు నిధులు ఇచ్చారని తెలిపారు. వ్యూహాత్మకంగానే జంటనగరాల అభివృద్ధికి నిధులు ఇచ్చారని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో వర్షాలు వస్తే కేసీఆర్ హయాంలో ఫామ్ హౌస్‌లో కూర్చొని మొసలి కన్నీరు పెట్టారని విమర్శించారు. పిట్ట కథలు చెప్పడంలో కేసీఆర్ దిట్ట అంటూ వ్యాఖ్యలు చేశారు. వాస్తవానికి దగ్గరలో బడ్జెట్ ఉందన్నారు. కేసీఆర్ హుస్సేన్ సాగర్ నీళ్లను కొబ్బరి నీళ్లు చేస్తా, మూసి నదిలో ఈతకొట్టేలా చేస్తా అని గప్పాలు కొట్టిండు అని అన్నారు. ఓల్డ్ సిటీ లో మౌలిక వసతులు లేవని తెలిపారు. మెట్రో విస్తరణకు నిధులు ఇచ్చారన్నారు. రూరల్ ప్రాంతంతో పాటు రాజధాని హైదరాబాద్ కోసం భారీగా నిధులు కేటాయించారని చెప్పారు. డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ చదువుతుంటే కేసీఆర్ బయటికొచ్చి విమర్శలు చేశారని మండిపడ్డారు. కేసీఆర్ పదేళ్ల కాలంలో హైదరాబాద్ చుట్టుపక్కల భూములు అమ్మడంపైనే, అప్పులు చేయడంపైనే ఫోకస్ చేశారన్నారు. ఎవరైనా భూములు అమ్మాలన్నా, అప్పులు చేయాలన్నా ఆయన వద్ద నేర్చుకోండని ఎద్దేవా చేశారు. పత్తాలు ఆడడం మాకు రావు, బీఆర్ఎస్.. బీజేపీ వాళ్ళకే వస్తాయ్ అంటూ జగ్గారెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కేసీఆర్‌పై గట్టిగానే విరుచుకుపడ్డారు. కేసీఆర్‌ను ప్రజలు చీల్చి చండాడితేనే ఎంపీ ఎన్నికల్లో ఒక్క సీటు గెలవక ఏడు సీట్లలో డిపాజిట్ కోల్పోయారని వ్యాఖ్యలు చేశారు.ఎనిమిది నెలలు ఇంట్లో ఉండి మధ్యలో రెండుసార్లు అసెంబ్లీ నడిచినా రాలేదని అంటూ కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. దేశ చరిత్రలో తెలంగాణ రాష్ట్రానికి వ్యవసాయ రంగానికి 72 వేల కోట్లు కాంగ్రెస్ కేటాయించిందని చెప్పుకొచ్చారు. నువ్వు ఏనాడైనా పెట్టావా కేసీఆర్ అంటూ ప్రశ్నించారు. తెలంగాణకు అన్యాయం చేసేలా కేంద్రం ఘోరంగా బడ్జెట్ పెడితే ఎందుకు కేసీఆర్ మాట్లాడలేదని నిలదీశారు.

# రాష్ట్ర అప్పులపై సీఎం చంద్రబాబు అబద్ధాలు

## తప్పుడు ప్రచారాలతో తప్పుదోవ పట్టించే ప్రయత్నం

## 52 రోజులుగా దాడులు, అత్యాచారాలు, ఆస్తుల ధ్వంసం

## లెక్కలు చూపాల్సి వస్తుందనే బడ్జెట్ పెట్టడం లేదు

## శ్వేత పత్రాలతో మభ్య పెట్టే యత్నం

## మీడియా సమావేశంలో మాజీ సిఎం జగన్



అమరావతి,జూలై26 (ప్రజా మంటలు):
రాష్ట్ర అప్పులపై సీఎం చంద్రబాబు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ ఆరోపించారు. శుక్రవారం తాడేపల్లిల ోని తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు పాలనలో రాష్ట్రం తిరోమనంలో వెళ్తోందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 52 రోజుల్లో రాష్ట్రంలో అక్రమాలు, ఆకృత్యాలు పెరిగిపోయాయని ఆరోపణలు గుప్పించారు. ప్రశ్నించే వాళ్లను అణచివేస్తున్నారు. వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. విధ్వంస పాలన సాగుతుంటే పోలీసులు ప్రేక్షకపాత్ర వహిస్తున్నారు. బడ్జెట్ కూడా పెట్టలేని స్థితిలో చంద్రబాబు ప్రభుత్వం ఉంది. పూర్తి స్థాయి బడ్జెట్ పెడితే బాబు హామీలకు లెక్కలు చూపాల్సి వస్తుంది. అందుకే బడ్జెట్ ప్రవేశపెట్టడానికి వెనకడుగేస్తున్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రం అంధకారంలోకి వెళ్లిందని అబద్దాలు ప్రచారం చేస్తున్నారు. బాబు పాలనలోనే రాష్ట్రం ఆర్థికంగా దిగజారిందని జగన్ అన్నారు. ఎన్నికల సమయంలో 14 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయని చెబుతూ.. సూపర్ సిక్స్ హామీలు జగన్ విమర్శించారు. 'ఇప్పుడు అధికారం వచ్చాక అది చూపించడానికి ఇబ్బందులు పడుతున్నారు. గవర్నర్ ప్రసంగంలో రూ.10 లక్షల కోట్ల అప్పు అయ్యిందని చూపించారు. శ్వేత పత్రాలతో మభ్య పెట్టే యత్నం చేస్తున్నారు. ఆర్బీఐ, కాగ్, రాష్ట్ర బ్జడెట్ లెక్కల ప్రకారం 2024 జూన్ వరకు కూటమి సర్కార్ గ్దదెనెక్కేవరకు రూ.5 లక్షల 18 వేల కోట్ల అప్పు మాత్రమే అయింది. చంద్రబాబు హయాంలో 21.63 శాతం దాకా అప్పు చేశారు. వైసీపీ హయాంలో 12.9 శాతం అప్పు చేశాం. కేంద్ర ఆర్థిక సర్వే మా ప్రభుత్వ పని తీరును మెచ్చుకుంది. బ్జడెట్‌లోనూ ఈ లెక్కలన్నీ చెప్పాల్సి వస్తుందనే పూర్తిస్థాయి బడ్జెట్ పెట్టడం లేదు. 14 లక్షల కోట్ల అప్పు ఉందని చెప్పడం సరికాదు' అని జగన్ అన్నారు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రం ఎటు వైపు వెళ్తుందో ఆలోచించాలని, పురోగతి వైపు వెళు ్తందా?.. తిరోగమనంలో వెళ్తోందా? గమనించాలని ఏపీ ప్రజలకు జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు ఇచ్చారు. రాష్ట్రంలో కొనసాగుతున్న అరాచకాలు, చంద్రబాబు విడుదల చేస్తున్న అబద్ధపు శ్వేత పత్రాలు, వైఎస్సార్‌సీపీ హయాంపై చేస్తున్న తప్పుడు ప్రచారాలపై తాడేపల్లిలోని తన కార్యాలయంలో జగన్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో గత 52 రోజులుగా దాడులు, అత్యాచారాలు, ఆస్తుల ధ్వంసం కొనసాగుతోంది. ప్రశ్నించే వాళ్లను అణచివేసే ధోరణితో పాలన ముందుకు సాగుతోంది. విధ్వంస పాలన కొనసాగుతుంటే.. పోలీసులు పూర్తిగా ప్రేక్షకపాత్ర వహిస్తున్నారు. చంద్రబాబు ప్రభుత్వం ఏడు నెలల ఓటాన్ బ్జడెట్ పెడుతోంది. పూర్థిస్థాయి బ్జడెట్ పెట్టే ధైర్యం లేంటే ఎంతటి దారుణమైన, అధ్వానమైన పాలనో అర్థం చేసుకోవాలి. ఫుల్ బ్జడెట్ పెడితే చంద్రబాబు నాయుడు మోసపూరిత హామీలు ఏమైతే ఇచ్చారో.. వాటికి కేటాయింపులు చూపించాల్సిన అవసరం వస్తుంది. అందుకే ఆ పని చేయడం లేదు. చంద్రబాబు 2019లో దిగిపోయే నాటికి రూ.2 లక్షల 72 వేల కోట్ల అప్పు ఉంది. వైఎస్సార్‌సీపీ హయాంలో ఆ అప్పు రూ.5 లక్షల 18 వేల కోట్లకు చేరింది. గ్యారెంటీలు, విద్యుత్ ఒప్పందాలు కలిపినా రూ. 7లక్షల 48 వేల కోట్లు మాత్రమే. అయినా గవర్నర్ ప్రసంగంలో అబద్ధం చెప్పించారు. ఇలా రూ. 14 లక్షల కోట్ల అప్పు ఉందని చెప్పడం ధర్మమా?. వాస్తవాలపై గవర్నర్‌కు లేఖ రాస్తాం. ఆయనతోనూ అబద్దాలు చెప్పించిన విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్తాం. చంద్రబాబు అధికారం చేపట్టేనాటికి రూ.7 వేల కోట్లకు పైగా ఖజానా సొమ్ము ఉంది. కానీ, మేం అధికారం చేపట్టేనాటికి రూ.100 కోట్లే ఉంది. ఆ విషయాన్ని ఈనాడు కూడా రాసింది. మేం అధికారంలో ఉండగా మేనిఫెస్టోలో ప్రతీ హామీని అమలు చేశాం. డీబీటీ ద్వారా బటన్ నొక్కి రూ.2.71 లక్షల కోట్లు లబ్దిదారులకు జమ చేశాం. పార్టీ, ప్రాంతాలు కూడా చూడకుండా అందరికీ సంక్షేమం అందించాం. చంద్రబాబు హయాంలో 21.63 శాతం దాకా అప్పు చేశారు. వైఎస్సార్‌సీపీ హయాంలో 12.9 శాతం అప్పు చేశాం. కేంద్ర ఎకనామిక్ సర్వే మా ప్రభుత్వ పని తీరును మెచ్చుకుంది. అయినా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆగమైనట్లు చిత్రీకరించడం ఎంత వరకు సమంజసం?. బ్జడెట్‌లోనూ ఈ లెక్కలన్నీ చెప్పాల్సి వస్తుందనే పూర్తిస్థాయి బ్జడెట్ పెట్టడం లేదు. అసలు లేని రూ.14 లక్షల కోట్ల అప్పు ఉందని చెప్పడం ధర్మమా?. చంద్రబాబు హయాంలో 21.63 శాతం దాకా అప్పు చేశారు. వైఎస్సార్‌సీపీ హయాంలో 12.9 శాతం అప్పు చేశాం. కేంద్రం ఇచ్చిన అనుమతుల కన్నా తక్కువ అప్పే చేశాం. కోవిడ్ టైంలోనూ పూర్తి స్థాయి బ్జడెట్ పెట్టాం. ఆ టైంలో కేంద్రం నుంచి పన్నుల వాటా తగ్గింది. అయినా సంక్షేమం ఆపలేదు. ఈ లెక్కన ఎవరు ఆర్థికంగా ధ్వంసం చేసినట్లు? కేంద్ర ఎకనామిక్ సర్వే మా ప్రభుత్వ పని తీరును మెచ్చుకుంది. కేవలం.. బ్జడెట్‌లోనూ ఈ లెక్కలన్నీ చెప్పాల్సి వస్తుందనే చంద్రబాబు ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ పెట్టడం లేదన్నారు. 2019–24మధ్య రాష్ట్రంలో భారీగా జరిగిన ఆర్థిక నిర్వహణ లోపాలపై శ్వేతపత్రాన్ని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు నేడు సభ ముందు ఉంచారు. అయిదేళ్ల పాటు పట్టిసీమను ఆపరేట్ చేయలేదని వెల్లడించారు.

# తెలంగాణ బడ్జెట్ చారిత్రాత్మకం



- దేశానికే ఆదర్శంగా నిలిచింది
- వ్యవసాయానికి రూ.72వేల కోట్లు కేటాయించడం అరుదు
- ఇంతగొప్ప బడ్జెట్ ఎప్పుడైనా పెట్టావా కేసిఆర్!
- కేంద్ర బడ్జెట్‌పై ఎందుకు మాట్లాడడం లేదు?
- కేసీఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రులు, కోమటిరెడ్డి, జూపల్లి

నల్గొండ (ప్రజా మంటలు):
భవిష్యత్తులో బడ్జెట్‌ను చీల్చి చెండాడుతామంటూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... కేసీఆర్‌ను ప్రజలు చీల్చి చండాడితేనే ఎంపీ ఎన్నికల్లో ఒక్క సీటు గెలవక ఏడు సీట్లలో డిపాజిట్ కోల్పోయారని వ్యాఖ్యలు చేశారు. నీ స్థానంలో ఎవరున్నా రాజకీయాలు బంద్ చేసుకొని శాశ్వతంగా రాజకీయాలు విరమించు కోవాలి. ఎనిమిది నెలలు ఇంట్లో ఉండి మధ్యలో రెండుసార్లు అసెంబ్లీ నడిచినా రాలేదని అంటూ కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. దేశ చరిత్రలో తెలంగాణ రాష్ట్రానికి వ్యవసాయ రంగానికి 72 వేల కోట్లు కాంగ్రెస్ కేటాయించిందని చెప్పుకొచ్చారు. నువ్వు ఏనాడైనా పెట్టావా కేసీఆర్ అంటూ ప్రశ్నించారు. తెలంగాణకు అన్యాయం చేసేలా కేంద్రం ఘోరంగా బడ్జెట్ పెడితే ఎందుకు కేసీఆర్ మాట్లాడలేదని నిలదీశారు. బీజేపీలోకి బీఆర్ఎస్ విలీనానికి చర్చలు జరుగుతున్నాయంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అటువైపు అడుగులు పడుతున్నాయనడానికి ఇదే నిదర్శనమన్నారు. రేపు లోకల్ బాడీ ఎన్నికల వరకు బీఆర్ఎస్ ఉంటే అడ్రస్ లేకుండా చేస్తామన్నారు. బ్రాహ్మణ వెల్లంలో పది రోజుల్లో ట్రయల్ రన్ ఉంటుందని, డిసెంబర్‌లోపు కాల్వల నిర్మాణం పూర్తి అవుతుందని తెలిపారు. ఎస్ఎల్బీసీ సొరంగం తవ్వేందుకు అమెరికా నుంచి మిషన్ బేరింగ్ వచ్చే నెల 10న వస్తుందన్నారు. త్వరలోనే సొరంగ నిర్మాణం పూర్తి చేసి 4 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. తమది రైతు ప్రభుత్వం అనడానికి నిదర్శనం రాష్ట్ర బడ్జెట్‌లో 72,659 కోట్ల రూపాయలు వ్యవసాయ రంగానికి కేటాయించడమే నిదర్శనమని కోమటిరెడ్డి వెంకట రెడ్డి అన్నారు. రాష్ట్ర బడ్జెట్‌పై శుక్రవారం నల్లగొండలోని తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. రుణమాఫీకి 31 వేల కోట్ల రూపాయలు కేటాయించామన్నారు. దక్షిణ తెలంగాణ లోని ప్రాజెక్టుల పూర్తికి పెద్ద ఎత్తున నిధుల కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ఎస్ఎల్బీసీ సొరంగం, శివన్న గూడెం, బ్రాహ్మణ వె÷–లలెముల, పాలమూరు– రంగారెడ్డి, సీతారామ వంటి ప్రాజె క్టుల పూర్తికి ఎక్కువ నిధులు కేటాం ఇంచినట్లు ఆయన పేర్కొన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణ అభివృ ద్ధికి 29 వేల కోట్ల రూపాయలు, ఆర్ అండ్ బికి 7,315 కోట్ల రూపాయల కేటాయించినట్లు చెప్పారు. కేంద్ర బ్జడెట్లో రాష్ట్రానికి కేంద్రం మొండి చేయి చూపించిందని విమర్శిం చారు. తెలంగాణ నిధులు కేటా యింకపోవడం బీజేపీకి తెలంగాణపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమ న్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీకి రెండు నెలల్లో టెండర్లు పిలుస్తామన్నారు. ఎస్ఎల్బీసీ సొరంగం తవ్వేందుకు అమెరికా నుండి మిషన్ బేరింగ్ ఆగస్ట్10న వస్తున్నాయని చెప్పారు. త్వరలోనే సొరంగ నిర్మాణం పూర్తి చేసి 4 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తామని తెలిపారు. తెలంగాణకు అన్యాయం చేసేలా కేంద్రం బ్జడెట్ పెడితే ఎందుకు కేసీఆర్ మాట్లాడలేదని ప్రశ్నించారు. బీజేపీలోకి బీఆర్ఎస్ విలీనానికి చర్చలు జరుగుతున్నాయని అటువైపు అడుగులు పడుతున్నాయనడానికిదే నిదర్శనమని అన్నారు. రేపు లోకల్ బాడీ ఎన్నికల వరకు బీఆర్ఎస్ ఉంటే అడ్రస్ లేకుండా చేస్తామన్నారు.కాగా.. తెలంగాణ అసెంబ్లీలో రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై కేసీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే... సభలో బడ్జెట్ ప్రసంగం ముగింపు రెండు నిమిషాల ముందే బయటకు వచ్చిన కేసీఆర్ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ప్రతిపక్ష నేతగా తొలిసారి మాట్లాడారు. దాదాపు పదేళ్ల తర్వాత కేసీఆర్ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. బ్జడెట్లో రాష్ట్ర ప్రభుత్వం రైతులను, వృత్తి కార్మికులను వంచించిందని విమర్శించారు. బడ్జెట్ అంతా ట్రాష్. గ్యాస్ అని.. ఈస్ట్‌మన్ కలర్ మాదిరిగా చెప్పారని దుయ్యబట్టారు. ఓ కథ చెప్పినట్లు ఉందంటూ ఎద్దేవా చేశారు. బడ్జెట్‌లో పారిశ్రామిక పాలసీ లేదని.. ఐటీ పాలసీ లేదని అన్నారు. పేదలకు సంబంధించి ఈ సర్కారుకు ఓ పాలసీ అంటూ లేదన్నారు. ఇది పేదల, రైతు బ్జడెట్ కాదన్నారు. ఎవరి బ్జడెట్ అనేది విశ్లేషణలో తెలుస్తుందని.. భవిష్యత్తులో దీన్ని చీల్చి చెండాడతామంటూ మాజీ ముఖ్యమంత్రి వ్యాఖ్యలు చేశారు. మరోవైపు బడ్జెట్‌పై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా గట్టి కౌంటర్ ఇచ్చారు. కేంద్ర బ్జడెట్‌పై స్పందించని కేసీఆర్.. రాష్ట్ర బ్జడెట్ మీద మాట్లాడటం విడ్డూరంగా ఉందని మంత్రి సీతక్క విమర్శించారు. కేంద్ర బ్జడెట్‌పై మాట్లాడని కేసీఆర్.. రాష్ట్ర బ్జడెట్‌ను విమర్శించడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఇది ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని మంత్రి అన్నారు.

### వ్యవసాయరంగానికి పెద్దపీట వేసాం: మంత్రి జూపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంతా ట్రాష్.. గ్యాస్ అని.. ఈస్ట్‌మన్ కలర్ మాదిరిగా చెప్పారని.. ఓ కథ చెప్పినట్లు ఉందంటూ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఎక్సైజ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ... 2023లో రెండు లక్షల తొంభై వేల కోట్లు ఖర్చు చేసినట్టు కేసీఆర్ ప్రజలకు చూపించారని.. ఆదాయాన్ని ఎక్కువగా చూపించి ప్రజలను మోసం చేసినప్పుడు.. అది గ్యాస్, ట్రాష్ కాదా? అని సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ బడ్జెట్‌లో 25 శాతం వ్యవసాయానికి ఖర్చుపెడితే.. 15 శాతం గత ప్రభుత్వం అప్పులు తీర్చడంలోనే సరిపోతుందని తెలిపారు.కేసీఆర్ అమల్లోకి తెచ్చిన రైతు బంధుని రైతు భరోసాగా మార్చి కొనసాగించామన్నారు. రైతు పండించిన ధాన్యానికి అదనంగా 500 రూపాయిలు బోనస్ ఇచ్చామన్నారు. ఏడు నెలలకే తాము 30,000 కోట్ల అప్పు తెచ్చామని కేసీఆర్ మాట్లాడుతున్నారని.. తాము తెచ్చిన అప్పు బీఆర్ఎస్ చేసిన అప్పులు తీర్చడానికే సరిపోతుం దంటూ వ్యాఖ్యలు చేశారు. 'అసెంబ్లీకి కేసీఆర్ ఇన్నిరోజులు ఎందుకు రాలేదు? అంత గర్వమా? కేసీఆర్ కన్నా రేవంత్ రెడ్డిది చిన్న వయసు కాబట్టి ఆయన ముందు అసెంబ్లీలో కూర్చోవడానికి కేసీఆర్‌కు చిన్న చూపా?' ప్రశ్నల వర్షం కురిపించారు. ఆరు గ్యారంటీలు కూడా ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నప్పటికీ కేసీఆర్ తమపై విమర్శలు చేస్తూన్నారని మంత్రి జూపల్లి కృష్ణా రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు కేసీఆర్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. హైదరాబాద్‌లో వర్షాలు వస్తే కేసీఆర్ హయాంలో ఫామ్ హౌస్‌లో కూర్చొని మొసలి కన్నీరు పెట్టారని జగ్గారెడ్డి విమర్శించారు. పిట్ట కథలు చెప్పడంలో కేసీఆర్ దిట్ట అంటూ వ్యాఖ్యలు చేశారు. వాస్తవానికి దగ్గరలో నిన్నటి బ్జడెట్ ఉందన్నారు. కేసీఆర్ హుస్సేన్ సాగర్ నీళ్లను కొబ్బరి నీళ్లు చేస్తా, మూసి నదిలో ఈతకొట్టేలా చేస్తా అని గప్పాలు కొట్టిండు అని అన్నారు. ఓల్డ్ సిటీ లో మౌలిక వసతులు లేవని తెలిపారు. మెట్రో విస్తరణకు నిధులు ఇచ్చారన్నారు. రూరల్ ప్రాంతంతో పాటు రాజధాని హైదరాబాద్ కోసం భారీగా నిధులు కేటాయించారని చెప్పారు. డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బ్జడెట్ చదువుతుంటే కేసీఆర్ బయటికొచ్చి విమర్శలు చేశారని జగ్గారెడ్డి మండిపడ్డారు.
మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా కేసీఆర్‌పై మండిపడ్డారు. కేసీఆర్‌ను ప్రజలు చీల్చి చండాడితేనే ఎంపీ ఎన్నికల్లో ఒక్క సీటు గెలవక ఏడు సీట్లలో డిపాజిట్ కోల్పోయారని వ్యాఖ్యలు చేశారు. 'నీ స్థానంలో ఎవరున్నా రాజకీయాలు బంద్ చేసుకొని శాశ్వతంగా రాజకీయాలు విరమించుకోవాలి. ఎనిమిది నెలలు ఇంట్లో ఉండి మధ్యలో రెండుసార్లు అసెంబ్లీ నడిచినా రాలేదు' అంటూ కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. దేశ చరిత్రలో తెలంగాణ రాష్ట్రానికి వ్యవసాయ రంగానికి 72 వేల కోట్లు కాంగ్రెస్ కేటాయించిందని చెప్పుకొచ్చారు. 'నువ్వు ఏనాడైనా పెట్టావా కేసీఆర్' అంటూ ప్రశ్నించారు. తెలంగాణకు అన్యాయం చేసేలా కేంద్రం ఘోరంగా బ్జడెట్ పెడితే ఎందుకు కేసీఆర్ మాట్లాడలేదని మంత్రి కోమటిరెడ్డి నిలదీశారు.

# హైదరాబాద్ సమగ్రాభివృద్ధికి అడుగులు

హైదరాబాద్ సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం కావాల్సి ఉంది. ప్రధానంగా మురుగునీరు, చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు,ట్రాఫిక్ సమస్యలు ఎప్పటినుంచో వేధిస్తున్నాయి. నగరంలో చెత్తను ఎక్కడపడితే అక్కడ వేసేస్తున్నారు. ఈ విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. చెత్తను వీధుల్లో ఎక్కడ పడితే అక్కడ పడేసే విధానాలకు స్వస్తి పలకాలి. అవసరమైతే జరిమానాలు విధించాలి. దీనికితోడు నగరంలో రోడ్లపై వెలసిన ఆలయాలు, దర్గాలు, ఇతర కట్టడాల తొలగింపుపై కఠిన చర్చలకు ఉపక్రమించాలి. లేకుంటే అవి రోడ్ల కు అడ్డంగా ఉండడం వల్ల ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయి. హైదరాబాద్‌తో అనుబంధం ఉన్న వారిని, రాజకీయ పార్టీలను కూర్చోబెట్టి ఈ సమస్యలపై చర్చించాలి. రోడ్డు మధ్యలో ఉన్న ప్రార్థనా స్థలాలు, దర్గాల తొలగింపు అనివార్యం కావాలి. నగర సుందరీకరణలో వీటి తొలగింపు అత్యంత ముఖ్యం. అలాగే నాలాల ఆక్రమణలపై ఉక్కుపాదం మోపాలి. డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేసుకోవాలి. వర్షం వస్తే కాలనీలు మునిగే పరిస్థితి రా కుండా చూసుకోవాలి. ఈ క్రమంలో బడ్జెట్ ప్రతిపాదనలను చూశాక హైదరాబాద్ రూపురేఖలు మారబోతున్నాయి. ఇప్పటికే శివారు ప్రాంతాలు బాగా అభివృద్ధి చెందాయి. తెలంగాణకు మణిహారమైన హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రసంగంలో తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో నగర అభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించారు. శంషాబాద్ విమానాశ్రయం వరకూ మెట్రో విస్తరణకు రూ.100 కోట్లు, మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుకు రూ.1500 కోట్లు, రీజనల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టుకు రూ.1,525 కోట్లు, ఔటర్ రింగ్ రోడ్డుకు రూ.200 కోట్లు, హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు రూ.500 కోట్లు, హైడ్రా సంస్థకు రూ.200 కోట్లు, మెట్రో వాటర్ వర్క్సుకు రూ.3,385 కోట్లు కేటాయించారు. నగరంలో పారిశుద్ధ్య, మురుగు, నీటి, తాగునీటి సమస్యలు గత పదేళ్లుగా నిర్లక్ష్యానికి గురైనట్లు భట్టి విమర్శించారు. భాగ్యనగరాన్ని మరింత ప్రణాళికా బద్ధంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ కేటాయింపులు ఇంతగా గతంలో ఎప్పుడూ జరగలేదు. దీనికితోడు మెట్రో విస్తరణ, మూసీ సుందరీకరణతో నగర రూపురేఖలు మారుతాయి. పట్టణ విపత్తుల నివారణకు, వాటిని ఎదుర్కొన డానికి తీసుకోవాల్సిన చర్యలను చేపట్టడంతో పాటు, ఎలాంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొని తక్షణ రక్షణ చర్యలు తీసుకొనే విషయంలో జాతీయ, రాష్ట్రేతర సంస్థలతో సమన్వయాన్ని చేస్తుంది. ఈ సంస్థలో ఆస్తుల పరిరక్షణకు, విపత్తుల నిర్వహణకు ప్రత్యేక విభాగాలు ఉంటాయి.

బడ్జెట్‌లో హైడ్రా సంస్థకు రూ.200 కోట్లు కేటాయించారు. దీంతో ఇప్పుడు హైడ్రా తన పనిని వేగంగా చురుకుగా చేపట్టడానికి వీలవుతుంది. అలాగే అన్యక్రాంతం అయిన భూములను పరిరక్షించేందుకు వీలవుతుంది. ఇకపోతే ప్రధానంగా నగరంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉంది. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో పాటు శివారు ప్రాంతాలు విస్తరించి, నగరంలో కలిసి పోవడం, పట్టణీకరణ విషయంలో క్రమపద్ధతి లేకపోవడంతో నగరం నరకకూపంగా మారుతోంది. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా సుమారు 110 చదరపు కి.మీల పట్టణ ప్రాంతం పునరుజ్జీవనం చెందు తుంది. అలాగే, నదీ తీర ప్రాంతంలో క్రొత్త వాణిజ్య, నివాస కేంద్రాలు వెలిసి, పాత హెరిటేజ్ ప్రాంతాలు క్రొత్తదనాన్ని సంతరించుకుంటాయి. ఈ ప్రాజెక్టు కోసం బడ్జెట్‌లో రూ.1500 కోట్లు ప్రతిపాదించడం ఆహ్వానించదగ్గ పరిణామంగా చూడాలి. ఇకపోతే జిహెచ్ఎంసి పరిధిలో మౌలిక వసతుల కల్పనకు రూ.3,065 కోట్లు కేటాయింపు కూడా కలసి రానుంది. ఎయిర్ పోర్ట్ వరకూ మెట్రో విస్తరణకు రూ.100 కోట్లు, ఓఆర్ఆర్‌కు రూ.200 కోట్లు, హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు రూ.500 కోట్లు, పాత నగరానికి మెట్రో విస్తరణకు రూ.500 కోట్లు, మల్టీ మోడల్ సబర్బన్ రైలు ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్‌కు రూ.50 కోట్లు కేటాయింపు జరిగింది. ఇవన్నీ కూడా ట్రాఫిక్‌ను కంట్రోల్ చేసేవే. ఇకపోతే నగరంలో విలువైన భూములు అన్యాక్రాంతం అయినా గత పదేళ్లుగా పట్టింపు లేకుండా పోయింది.

ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌లోని ప్రభుత్వ భూములు ఏ విధంగానైతే అన్యాక్రాంతమయ్యాయో, స్వరాష్ట్రంలో దానికి రెట్టింపు భూ విధ్వంసం జరిగింది. ఆనాటి గొలుసుకట్టు చెరువులు చాలా మాయం చేసి, కొండలు, గుట్టలను పిండి చేసి రియల్ ఎస్టేట్ ప్లాట్లుగా మార్చేసి అమ్మేశారు. గత ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ప్రభుత్వ భూములకు రక్షణగా ఉండే వీఆర్ఓ, వీఆర్ఏలను రెవెన్యూశాఖ నుంచి దూరం చేయడంతో కబ్జాలకు ప్రభుత్వమే ఉసిగొలిపినట్ట య్యింది. అధికార అండతో విలువైన భూములను కాజేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో జరిగిన భూ విధ్వంసంపై దృష్టి పెట్టింది. ప్రభుత్వ భూములను, చెరువులను కాపాడేందుకు సీఎం రేవంత్ రెడ్డి సరికొత్త ఆలోచన చేసి, హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ ప్రొటెక్షన్ హైడ్రా అనే ఓ ప్రత్యేక విభాగాన్నే ఏర్పాటు చేశారు. బడ్జెట్‌లో 'హైడ్రా'కు 200 కోట్ల రూపాయల కేటాయింపు ప్రభుత్వ సంకల్ప శుద్ధికి నిదర్శనం. జీహెచ్ఎంసీ పరిధిని ఔటర్ రింగు రోడ్డు వరకు విస్తరిం చేందుకు సీఎం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నందున, జీహెచ్ఎంసీతో పాటు ఔటర్ వరకు ఉన్న ప్రాంతాలు హైడ్రా పరిధిలోకి రానున్నాయి. సుమారు 2 వేల చదరపు కిలోమీటర్లు, 27 మునిసిపాలిటీలు, 33 పంచాయ తీలను కలుపుకొని స్వయం ప్రతిపత్తితో ఉండేలా హైడ్రాను అందుబాటులోకి తెచ్చారు. చెరువుల కబ్జాలకు అడ్డుకట్ట వేయడం, ప్రభుత్వ స్థలాల పరిరక్షించడం, అక్రమ నిర్మాణాలను నియంత్రించడంలో ప్రధాన భూమికను పోషించనుంది. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణతో పాటు విపత్తుల నిర్వహణలోనూ అది కీలకం. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధిలో వేలాది ఎకరాల ప్రభుత్వ, చెరువు, వక్ఫ్, దేవాదాయశాఖ, పార్కులు, ఇనాం భూములు కబ్జాదారుల చెరల్లో ఉన్న విషయం తెలిసిందే. గత కొన్నేళ్లుగా ఈ ఆక్రమణలపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇంకా చెరువులు, కుంటలు, నాలాలు, ప్రభుత్వ భూములు కబ్జాల పాలవుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో కబ్జాదారుల బారి నుంచి సర్కారు భూములకు విముక్తి కల్పించడంతోపాటు ఇకముందు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా నిరోధించడం కోసం సరికొత్తగా రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాను అందుబాటులోకి తెచ్చింది. భూముల ధరలకు రెక్కలు రావడంతో రాత్రికి రాత్రే మట్టిపోస్తూ చెరువులను నామరూపం లేకుండా పూడ్చేస్తున్నారు. ఈ నేపథ్యంలో చెరువులు, కుంటల కబ్జాలపై వచ్చే ఫిర్యాదుల మీద హైడ్రా తక్షణమే స్పందిస్తుంది.

# అనితర సాధ్యాలు.. సంగం లక్ష్మీబాయి సేవలు

## జూలై 27.. సంగం లక్ష్మీబాయి జయంతి



రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494



తెలంగాణ సాయుధ పోరాటం తో పాటు స్వాతంత్ర్య సంగ్రామం లో మహిళలను ముందుండి నడిపించిన ధీర వనిత ఆమె.

బాలికల, స్త్రీల సంక్షేమం కోసం నిరంతరం తపించి, జీవితాంతం చిత్తశుద్ధితో పాటుపడిన సేవా నిరతికి ప్రతిరూపం ఆమె. స్వాతంత్ర్య సమర యోధురాలుగా తామ్రపత్ర గ్రహీత ఆమె. శాసన సభ్యురాలిగా, విద్యా మంత్రిణిగా, ఆంధ్రప్రదేశ్ సామాజిక, సంక్షేమ సలహా బోర్డు కోశాధికారిణిగా, హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ మహిళా విభాగం కన్వీనర్‌గా, ఆంధ్ర మహిళా సభ సభ్యురాలిగా, అంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ బాధ్య రాలిగా సమర్థ వంతంగా పనిచేసి, ప్రశంసలు అందుకున్న బహుముఖ ప్రజ్ఞాశాలి ఆమె.

ఆంధ్రప్రదేశ్ నుండి లోక్‌సభ సభ్యురాలైన తొలి మహిళగా గుర్తింపు పొందిన సంగం లక్ష్మీబాయి. సంగం లక్ష్మీబాయి(జూలై 27, 1911 – జూన్ 3, 1979) 1911, జూలై 27 న ఘటకేసర్ సమీపం లోని ఒక కుగ్రామంలో జన్మించారు. బాల్యం లోనే తల్లిదండ్రులు, చిన్నతనం లోనే వివాహమై భర్త చని పోవడంతో ఆమె అనాథ అయ్యారు. చాలా చురుకైన బాలిక కావడంతో మద్రాసు ఆంధ్ర మహిళా సభలో చదువుకునే అవకాశం లభ్యమైంది. కార్వే విశ్వ విద్యాలయం, ఉన్నవ లక్ష్మీ బాయమ్మ ప్రారంభించిన శారదా నికేతన్, మద్రాసు ఆర్ట్స్ కళాశాలలో చదువుకున్నారు. అక్కడ ఉన్నత చదువుల అనంతరం తిరిగి హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఆమె విద్యార్థిగా ఉన్న రోజులలో సైమన్ కమీషన్ ను వ్యతిరేకించారు. ఉప్పు సత్యాగ్రహం (1930–31) లో క్రియాశీలంగా పాల్గొని ఒక సంవత్సరం జైలు శిక్ష అనుభవించారు.

స్వామి రామానందతీర్థ ఆధ్వర్యంలో సాగిన నిజాం వ్యతిరేక ఉద్యమంలో ముఖ్య పాత్ర వహించారు. 1932లో శాసనోల్లంఘనలో పాల్గొని అరెస్ట్ అయి రాయవెల్లూరు జైలులో శిక్ష అనుభవించారు. ఆమె వినోభా భావే యొక్క తొలి పాద యాత్రకు తెలంగాణలో సారథ్యం వహించారు. 1950లో భూదానో ద్యమ యాత్ర కోసం తెలంగాణకు వచ్చిన ఆచార్య వినోబా బావే ఉపన్యాసాలను తెలుగులోకి అనువదించారు.

ఆమె 1952 లో నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం నుంచి హైదరాబాదు రాష్ట్ర శాసనసభకు ఎన్నికయ్యారు. బూర్గుల రామకృష్ణారావు కేబినెట్‌లో విద్యాశాఖ సహాయ మంత్రిగా 1954 నుంచి 1956 వరకు బాధ్యతలు నిర్వర్తించారు. ఆమె హయాంలోనే తెలంగాణ జిల్లాల్లో బాలికల కోసం ప్రత్యేకంగా ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలు ప్రారంభమయ్యాయి. మంత్రిగా సంపాదన మొత్తాన్ని స్త్రీ సేవాసదన్‌కు ఉపయోగించారు. 1955లో దాన్ని తన సహచరులైన కేవీ రంగారెడ్డి, ఎ.శ్యామలాదేవి, పి.లలితాదేవి, పాశం పాపయ్య, ఎం.భోజ్‌రెడ్డితో కలిసి ఇందిరా సేవా సదన్‌గా రిజిస్టర్ చేయించారు. తద్వారా అనాథ మహిళలు, శిశువులకు ఉచిత విద్యనందించారు. సంతోష్ నగర్ చౌరస్తాలో ప్రస్తుతం ఐ.ఎస్.సదన్ గా పిలవబడుతున్న ప్రాంతంలో ఆమెకు రెండెకరాల స్థలంలో ఇల్లుండేది. తమ సొంత ఇంటిలోనే అనాథ శరణాలయాన్ని ప్రారంభించారు. అదే కాకుండా రాధికా మెటర్నిటీ హెూమ్, వసు శిశువిహార్, మాశెట్టి హనుమంతు గుప్తా బాలికల ఉన్నత పాఠశాలల యొక్క స్థాపనలో ఆమె పాత్రలు మరిచి పోలేనివి.

లక్ష్మీబాయి సేవల గురించి తెలుసుకున్న నాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ స్వయంగా వచ్చి సాయం చేశారు. 1957లో మెదక్ నియోజక వర్గం నుండి 2వ లోకసభకు ఎన్నిక య్యారు. 1962 లో 3వ లోకసభకు ఎన్నికయ్యారు. మూడవ సారి 1967లో 4వ లోకసభకు వరుసగా మెదక్ లోకసభ నియోజకవర్గం నుండి ఎన్నికయ్యారు.

హైదరాబాదు యాదవ మహాజన సమాజం అధ్యక్షురాలిగా, అఖిల భారత విద్యార్థి సంఘం ఉపాధ్యక్షు రాలిగా, హైదరాబాదు ఫుడ్ కౌన్సిల్, ఆంధ్ర యువతి మండలి అధ్యక్షురాలిగా పని చేశారు. ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, అఖిల భారత కాంగ్రెసు కమిటీ బాధ్యురాలిగా కొన్నాళ్లు పని చేశారు. స్వాతంత్ర్య సమర యోధురాలిగా గుర్తించిన భారత ప్రభుత్వం ఆమెకు తామ్రపత్రం ఇచ్చి గౌరవించింది. 1979లో మరణించే వరకు లక్ష్మీబాయి స్త్రీలు, బాలికల సంక్షేమం కొరకు నిర్విరామ, అసమాన కృషి చేశారు.

## వ్యాసకర్తలకు వినతి

రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలపై వ్యాసాలు పంపేవారు మీ వ్యాసాలను వీలైనత క్లుప్తంగా, వివరణాత్మకంగా, 350-400 ల పదాలకు పరిమితం అయి ఉండేలా చూడండి. పెద్ద వ్యాసాలను పరిశీలించనడం సాధ్యం కాకపోవచ్చని గ్రహించగలరు. వర్డ్ డాక్యుమెంట్, లేదా ఓపెన్ ఫైల్ లో, ఈ మెయిల్ కు మాత్రమే పంపగలరు.

mantalukathalu@gmail.com

-ఎడిటర్




## గోపి నిజాయితీ

గోపి వాళ్ళ అమ్మమ్మ ఇంటికి వెళ్లేటప్పుడు అతనుకు రోడ్డుమీద సెల్ఫోన్ దొరికింది. గోపి దీనిని ఇక్కడే ఉంచాలా? తీసుకువెళ్లాల ?అని ఆలోచించాడు. ఇంటికి తీసుకువెళ్లి వాళ్ళ అమ్మకు చూపించినాడు .వాళ్ళ అమ్మ ఈ సెల్ఫోన్ ఎక్కడిది అని అడిగితే దారిలో దొరికింది అమ్మ అని చెప్పాడు.



అప్పుడు వాళ్ళ అమ్మ దొరికిన వస్తువు మనం తీసుకోకూడదు. అలాగే వారికే తిరిగి ఇవ్వాలి అని వాళ్ళ అమ్మ చెప్పింది.

అప్పుడు ఆ సెల్ ఫోన్ కు ఫోన్ వచ్చింది. అప్పుడు గోపి ఫోన్ మాట్లాడి జరిగిందంతా చెప్పాడు. తన ఇంటి అడ్రస్ ఇచ్చాడు అప్పుడు అతను వచ్చి గోపి కి థాంక్స్ చెప్పి బహుమతిగా కథల పుస్తకము ఇచ్చాడు .అప్పుడు గోపి చాలా సంతోషించి గోపి తన సెల్ ఫోన్ ఇచ్చాడు.

నీతి: "పరుల సొమ్ము పాము వంటిది"

బి.వేదశ్రీ
ఏడవ తరగతి
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాంపూర్
మండలం: నిజాంపేట
మెదక్ జిల్లా

# పిల్లల్లో అతిసారాన్ని ఆపుదాం



ఆరోగ్యవంతమైన దేశానికి ఆరోగ్యకరమైన పిల్లలు అవసరం. మన దేశంలో పిల్లల మరణాలకు అతిసారవ్యాధి ప్రధాన కారణంగా ఉంది. కలుషిత ఆహారం, కలుషిత నీరు త్రాగడం వలన ఈ వ్యాధి సంభవిస్తుంది. మన దేశంలో శిశు మరణాలు ఒక ముఖ్యమైన సమస్యగా తయారైనప్పటికీ పిల్లల మరణాల రేటును తగ్గించడంలో కొంత పురోగతి సాధించడం చెప్పుకోదగ్గ విషయం. పిల్లల మరణాలకు కారణాలు అనేకం. ఇవి ప్రాంతం సామాజిక ఆర్థికస్థితిని బట్టి మారుతూ ఉంటాయి. అతిసారానికి బ్యాక్టీరియా, వైరస్, పరాన్న జీవులు ప్రధాన కారకాలు. ఐదు సం వత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలలో అత్యంత సాధా రణ వైరల్ వ్యాధికారకాలలో రోటవైరస్, నోరోవైరస్, అడెనో వైరస్, ఆస్ట్రోవైరస్లు బాక్టీరియల్ వ్యాధికారక కారకాలలో ఎస్చె రిచియా కోలి, సాల్మోనెల్లా, షిగెల్లా, కాంపిలోబాక్టర్లు పరాన్నజీవి వ్యాధికారకాలలో క్రిప్టోస్పోరిడియం, గియార్డియా, ఎంటమీబా ఉన్నాయి. రోటవైరస్, ఈ.కోలి అన్ని వయసుల పిల్లలలో అత్యం త సాధారణ వ్యాధి కారకాలు. పరాన్నజీవి వ్యాధి కారకాలు మూడు నుండి ఐదు సంవత్సరాల వయస్సు గల పిల్లలలో ప్రబ లంగా ఉంటాయి. ఇ.కోలి, సాల్మోనెల్లా, షిగెల్లాతో సహా బాక్టీ రియల్ వ్యాధికారకాలు, రోటవైరస్, నోరోవైరస్, సాపోవైరస్ వంటివి ఆరు నుండి పది యేళ్ల వయస్సు పిల్లలలో సాధారణం. చిన్నపిల్లల విరేచనాలు నివారించదగినవి,నయం చేయగలవి.

స్టాప్ డయేరియా కార్యక్రమం:

అతిసారం అనేది పిల్లలు ఎదుర్కొనే సాధారణ వ్యాధి.మిషన్ ఇంద్రధనుష్, రోటావైరస్ వ్యాక్సిన్, స్టాప్ డయేరియా ప్రచారానికి మధ్య సంబంధం ఉంది. 2014 సం.లో రోటావైరస్ వ్యాక్సిన్‌ను ప్రవేశపెట్టిన మొదటి దేశం భారతదేశం. జాతీయ జలజీవన్ మిషన్, స్వచ్ఛభారత్ అభియాన్, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నెట్‌వర్క్ విస్తరణ దేశంలో డయేరియా కేసులతోపాటు మరణాల తగ్గింపుకు గణనీయంగా దోహదపడ్డాయి. ఇంతకుముందు ప్రభుత్వం డయేరియాను తగ్గించడానికి పక్షం రోజులకోసారి ప్రచారం నిర్వహించేది. అది ఇప్పుడు చాలా విస్తృతమైన సమగ్రమైన ప్రచారానికి పునరుజ్జీవింపజేయబడింది. 2014 లో ప్రారంభించబడిన ఈ చొరవ నివారణ , రక్షణ మరియు చికిత్స వ్యూహాన్ని పెంచడం, ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్స్ (ఒ ఆర్ యస్), జింక్ వినియోగాన్ని పెంచడంపై దృష్టి పెడుతుంది. ప్రచారం 2024 యొక్క నినాదం

" నివారణ , పారిశుద్ధ్యం, ఒ ఆర్ యస్ తో అతిసారాన్ని జాగ్రత్తగా చూసుకోండి ", ఇది నివారణ , పారిశుద్ధ్యం సరైన చికిత్స యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది.

**ప్రచార దశ:**

స్టాప్ డయేరియా ప్రచారం రెండు దశల్లో అమలు చేయబడుతుంది. 14 జూన్ నుండి 30 జూన్ 2024 వరకు ప్రారంభ దశ మరియు 1 జూలై నుండి 31ఆగస్టు 2024 వరకు ప్రచార దశ . డయేరియా నిర్వహణ నివారణకు సమగ్ర విధానాన్ని రూపొందించడం, చివరికి పిల్లల మరణాలను తగ్గించడం, మొత్తం ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, తాగునీరు పారిశుధ్య శాఖ, స్త్రీ శిశు అభివృద్ధి శాఖ , పాఠశాల విద్య గ్రామీణాభివృద్ధి పట్టణాభివృద్ధి శాఖ వంటి వివిధ మంత్రిత్వ శాఖలతో కలిసి పని చేస్తోంది. ఈ బహుళ రంగాల విధానం పిల్లల మరణాలను తగ్గించడానికి ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడానికి సమగ్రమైన ప్రభావవంతమైన కార్యక్రమాన్ని అందించడానికి ఉద్దేశించిన స్టాప్ డయేరియా ప్రచారానికి మెరుగైన సమన్వయం అమలును నిర్ధారిస్తుంది.

**డయేరియాకు కారణాలు:**

విరేచనాలతో మరణించే పిల్లలు తరచుగా పోషకాహార లోపంతో బాధపడుతుంటారు. దీనివలన వారు డయేరియా బారిన పడే అవకాశం ఉంది. ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలలో పోషకాహార లోపానికి అతిసారం ప్రధాన కారణం. అతిసార వ్యాధి వ్యక్తి నుండి వ్యక్తికి కూడా వ్యాపిస్తుంది. వ్యక్తిగత పరిశుభ్రత సరిగా లేకపోవడం వల్ల తీవ్రతరం అవుతుంది. ఆహారాన్ని అపరిశుభ్రమైన పరిస్థితుల్లో తయారుచేసినప్పుడు లేదా నిల్వ చేసినప్పుడు అతిసారం రావడానికి మరొక ప్రధాన కారణంగా చెప్పొచ్చు. అసురక్షిత గృహనీటి నిల్వ నిర్వహణ కూడా ఒక ముఖ్యమైన ప్రమాద కారకం. కలుషిత నీటిలో ఉండే చేపలును ఆహారంగా తీసుకోవడం కూడా వ్యాధికి దోహదపడతాయి.

**నివారణ చర్యలు::**

సురక్షితమైన నీరు త్రాగాలి. భోజనం చేసే ముందు సబ్బుతో చేతులు కడుక్కోవాలి. శిశువుకుమొదటి 6 నెలలు తల్లిపాలు తాగించాలి.

జనక మోహన రావు దుంగ
8247045230



## శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి
# శాఖాంబరి అలంకరణ

జనగామ జూలై 26 (ప్రజామంటలు):
జనగామ జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ శ్రీ ఉమామహేశ్వర గుడిలో శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి శాఖంబరి అలంకరణ పూజా కార్యక్రమం నిర్వహించారు. శాకంబరి అలంకరణలో భక్తులను చిరునవ్వుతో పలకరించిన అమ్మవారు. మా శెట్టి ప్రకాష్, ఉమా దంపతుల ఆధ్వర్యంలో గర్భాలయ ఆవరణ అంతా వివిధ రకాలైన కూరగాయలు, ఆకుకూరలు, పూలు, పండ్లతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. శాకంబరి రూపంలో శ్రీ శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారిని చూసి భక్తులు పులకరించారు. ఆషాడ మాసం శుక్రవారం పర్వదినం సందర్భంగా అమ్మవారికి శాకంబరి అలంకరణ తో పాటు పూజ, మహా పూర్ణాహుతి చేసి మహాహారతి ఇచ్చారు. శాకంబరి అలంకరణలో ఉన్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారిని దర్శించుకుంటే సకల శుభాలు కలుగుతాయనీ నమ్మకం. ఈ కార్యక్రమంలో సౌమ్య, అనురాధ, భారతమ్మ, రాణి, అమృతమ్మ, రేణుక, అమ్మాయి, మా శెట్టి ఉమా ప్రకాష్, లత, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ట్రైబల్ డిక్లరేషన్ ను ప్రకటించిన అమలు చేయాలి



జనగామ జూలై 26 (ప్రజామంటలు):
భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుగుల రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారం చేవెళ్ల బహిరంగ సభలో ప్రకటించిన ట్రైబల్ డిక్లరేషన్ను అమలు చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ మెమోరాండం అందజేశారు. జనాభా దామాషా ప్రాతిపదికన ప్రభుత్వ ప్రైవేటు సంస్థలలో విద్యా ఇతర సంస్థలలో 12 శాతం రిజర్వేషన్లు, పోడు భూముల సమస్య,ఇలా అనేక అంశాలను తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడ్డ మూడు నెలలకే అమలు చేస్తానని ఇప్పటివరకు చేయకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు రామ్ కోటి నాయక్, పాలకుర్తి అసెంబ్లీ కన్వీనర్ ఎస్టి మోర్చా ధరావత్ శీను నాయక్, జిల్లా ఇంచార్జ్ భూక్య నరేష్, కిషన్ నాయక్, చందర్ నాయక్, గుగులోతు లక్ష్మణ్ నాయక్, పరమేష్ నాయక్ ధరావత్,రాజు పాల్గొన్నారు.

## స్కందగిరి దేవస్థాన అడ్మిన్ మేనేజర్ హఠాన్మరణం



సికింద్రాబాద్ జులై 26 (ప్రజామంటలు): స్కందగిరి శ్రీ సుబ్రహ్మణ్యస్వామి దేవస్థాన అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ స్వామినాథన్ సురేష్ (57) ఈరోజు ఉదయం మల్కాజిగిరి లోని తన ఇంటిలో గుండెపోటుతో మృతి చెందారు. గత 12 ఏళ్లుగా ఆలయంలో అంకితభావంతో పనిచేస్తున్న సురేష్ మృతి పట్ల ఆలయ మేనేజింగ్ ట్రస్టీ కృష్ణన్ రాజమణి, దేవస్థాన పి.ఆర్.ఓ. రాంబాబు, సెక్యూరిటీ చీఫ్ బుగ్గయ్య, ఆలయ అర్చకులు దిగ్భ్రాంతి చెందారు. సురేష్ కుటుంబానికి సంతాపం తెలిపి, సానుభూతి వ్యక్తం చేశారు. స్వామినాథన్ సురేష్ కు భార్య ఒక కుమార్తె ఉన్నారు.

## అర్హులైన లబ్ధిదారులకే రెండు పడక గదుల ఇండ్లు



జనగామ జూలై 26 (ప్రజామంటలు):
అర్హులైన లబ్ధిదారులకే రెండు పడక గదుల ఇండ్లు మంజూరు చేయాలని స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణాలపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధ్యక్షతన సంబంధిత రెవెన్యూ, ఇంజనీరింగ్, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారులతో శాసనసభ్యులు సమీక్షించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ....తన నియోజక వర్గంలోని 5 మండలాలలో మంజూరైన 1145 ఇండ్లలో 615 టెండర్ దశలో ఉన్నాయని, పూర్తయిన ఇండ్లకు అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను త్వరితగతిన చేపట్టాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ లు పింకేశ్ కుమార్, రోహిత్ సింగ్, జనగామ, స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవోలు కొమరయ్య, వెంకన్న, గృహనిర్మాణ శాఖ నోడల్ అధికారి దామోదర్, టి.జి.డబ్ల్యు.ఐ.డి.సి. ఈఈ నరేందర్ రెడ్డి, డి.ఈ. కృష్ణ కుమార్, ఏ.ఈ.లు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి నిర్మూలనకు పార్లమెంట్ లో ప్రత్యేక చట్టం తేవాలి

### మహమ్మద్ అంకుస్ ప్రముఖ రాజకీయ విశ్లేషకులు డిమాండ్



జమ్మికుంట జూలై 26 (ప్రజామంటలు):
దేశంలో అవినీతి, లంచం విపరీతంగా పెరిగిపోయిందని ముఖ్యంగా ప్రభుత్వ అధికారుల్లో పైసలు ఇస్తేనే ఫైలు కదిలే పరిస్థితి ఉందని ఇది ఒక ఆనవాయితీగా అయిపోయిందని దీని ద్వారా సామాన్యుడు విపరీతమైన ఇబ్బందులకు గురి అవుతున్నాడని లంచం అనే దానిని నిర్మూలించుటకు నిఘా సంస్థలు ఎన్ని ఉన్నప్పటికీ ప్రభుత్వ అధికారుల్లో మాత్రం భయం అనేది లేకుండా విచ్చలవిడితనం పెరిగిపోయిందని మనం వరుస సంఘటనల ద్వారా చూస్తూ ఉన్నాం, లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ అధికారి అదే లంచం ఇచ్చి మళ్లీ ఉద్యోగం లోకి వస్తున్నాడని, లంచం అనే దాన్ని సమాజం నుండి రూపుమాపాలంటే. లంచం అనే పేరు వింటేనే ప్రభుత్వ అధికారుల్లో వణుకు పుట్టేలా బలమైన చట్టాలు చేయాలని దీనికోసం ముఖ్యంగా పార్లమెంటులో అవినీతి నిర్మూలన కోసం, లంచరహిత సమాజం కోసం ప్రత్యేక చట్టం తీసుకువచ్చేలా ప్రజలంతా కలసికట్టుగా ఉద్యమించాలని, లంచం తీసుకొని పట్టుబడ్డ వ్యక్తి 24 గంటల్లో ఉద్యోగం నుండి డిస్మిస్ చేసి ఇంటికి పంపించేలా బలమైన చట్టం చేసినప్పుడే ప్రభుత్వ అధికారుల్లో భయం అనేది ఉంటుందని, ఒక్కసారి లంచంతో పట్టుబడ్డ వ్యక్తి మళ్ళీ తన జీవితకాలంలో ఉద్యోగంలోకి రాకుండా చట్టం చేయాలని అప్పుడే ఈ లంచం అనేటువంటి దానిని సమాజంలో కూకటివేళ్లతో సహా పెకిలించ వచ్చని ప్రముఖ రాజకీయ విశ్లేషకులు మహమ్మద్ అంకుస్ డిమాండ్ చేశారు. దీనికోసం పార్లమెంటు ప్రత్యేక చట్టం చేసేలాఒత్తిడి తీసుకురావడం కోసం లంచ రహిత సమాజం కోసం ఒక సంస్థను స్థాపించి మేధావులు, యువత అందరూ కలసి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపైన ఒత్తిడి తీసుకువచ్చేలా కృషి చేయాలని యువతకు పిలుపునిచ్చారు.





**దొడ్డి కొమురయ్య సినిమా సహా నిర్మాతల సమావేశంలో పాల్గొన్న జిల్లా చైర్మెన్ మానాల కిషన్ తుల రాజేందర్, జాజాల జగన్, కోట వెంకటస్వామి నేతాజి కరస్పాడెంట్ సింగం భాస్కర్, ఏసీఏస్ రాజు, బెల్లం మల్లేషం, సంఘాల అధ్యక్షులు చెట్ల రాజేశ్వర్ ఏదుల మల్లేషం అడ్వకేట్ నటుడు.**

## ఉపాధ్యాయుల సంక్షేమమే పిఆర్ టియు టిఎస్ సంఘ లక్ష్యం

జనగామ జూలై 26 (ప్రజామంటలు):
2024 సంవత్సర సభ్యత్వ నమోదు కార్యక్రమం పిఆర్ టియు టిఎస్ జనగామ మండల శాఖ అధ్యక్షుడు బొగ్గారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో జనగామ జిల్లా అధ్యక్షుడు కొల్ల మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొల్ల మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ వివిధ కారణాల వలన పెండింగ్‌లో ఉన్న పదోన్నతులను, బదిలీలను రాష్ట్ర శాఖ చొరవ తీసుకొని ప్రభుత్వాన్ని ఒప్పించి ఇప్పించడం జరిగిందన్నారు. త్వరలోనే పెండింగ్ లో ఉన్న డిఏలను విడుదల చేయించడం అదేవిధంగా హెల్త్ కార్డులను తెప్పించడం మెరుగైన పిఆర్సి ని ఇప్పించడం తదితర సమస్యల పరిష్కార%శీ% కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి తో మాట్లాడి త్వరలో వచ్చేటట్లు చూడటం జరుగుతుందన్నారు. ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఎం.డి. జలీల్ రాష్ట్ర బాధ్యులు దుర్గాప్రసాద్ పుల్లారెడ్డి, నరేందర్, రమేష్, షఫీ మహమ్మద్ జిల్లా బాధ్యులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.





## తెలంగాణ బీసీ సాధికారత సంఘం రాష్ట్ర కార్యదర్శిగా గుడాల రాజేష్ గౌడ్

### నియామకపు పత్రం అందజేసిన ప్రతాని రామకృష్ణ గౌడ్

జగిత్యాల జూలై 26 (ప్రజామంటలు):
తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సాధికారత సంఘం రాష్ట్ర కార్యదర్శిగా జగిత్యాల పట్టణానికి చెందిన గుడాల రాజేష్ గౌడ్ నియామకం అయ్యారు. వెనుక బడిన తరగతుల కోసం నిరంతరం కృషి చేస్తూ సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన తరగతుల అభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారు. వాటిని గుర్తించి శుక్రవారం హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ప్రతాని రామకృష్ణ గౌడ్, రాజేష్ గౌడ్ కు నియామకపు పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీసీ కులస్తులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని సంక్షేమ పథకాలు అందే విదంగా కార్యాక్రయాలు చేపట్టి అవగాహన కల్పించేందుకు నిరంతరం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తాను చేపట్టే కార్యక్రమాలు గుర్తించి రాష్ట్ర కార్యదర్శి గా నియమించినందుకు బీసీ సాధికారత సంఘానికి రాజేష్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా ప్రాథమిక సహకార సంఘాల అధ్యక్షుల ఫోరంచే జిల్లా సహకార అధికారికి సత్కారం



జగిత్యాల జులై 26 (ప్రజామంటలు):
జిల్లా ప్రాథమిక సహకార సంఘుల అధ్యక్షుల ఫోరం తరపున జిల్లాకు జిల్లా సహకార అధికారి (డిసిఓ) గా నూతనముగా నియమితులైన ఎం. రఘువరన్( డి సి ఓ) జెడ్పి డిప్యూటీ సీఈవో (ఎఫ్ఎసి) ను మర్యాద పూర్వకముగా కలిసి సన్మానించి శాలువాతో సత్కరించిన ప్యాక్స్ చైర్మన్లు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ప్యాక్స్ చైర్మన్ పి. మహిపాల్ రెడ్డి, కల్లెడ ప్యాక్స్ చైర్మన్ సందీప్ రావు, నంచర్ల ప్యాక్స్ చైర్మన్ వేణుగోపాల్, జైన ప్యాక్స్ చైర్మన్ నరేష్, రాయికల్ ప్యాక్స్ చైర్మన్ మల్లారెడ్డి, చందోలి ప్యాక్స్ చైర్మన్ మాధవరావులు పాల్గొనడం జరిగింది.

## అనుమానాస్పద వ్యక్తులు ఉన్నట్లయితే పోలీస్ కు సమాచారం ఇవ్వండి మల్యాల ఎస్ఐ నరేష్




మల్యాల జులై 26 (ప్రజామంటలు):
గత కొద్ది రోజుల నుండి పలు స్కూళ్ల లోని కంప్యూటర్స్ ను గుర్తుతెలియని దొంగలు చోరీ చేస్తున్నారు. కావున మీరు మీ గ్రామాల్లో ఎవరైనా కంప్యూటర్స్ గాని సిపియూలు గాని తీసుకు వెళ్లినట్టుగా అనుమానాస్పదంగా తిరిగినట్టు తెలిస్తే మల్యాల పోలీస్ లకు సమాచారం ఇవ్వాల్సిందిగా కోరుచున్నారు. ప్రజలందరూ కూడా మీరు ఏదైనా పెళ్ళికి వెళ్ళినా గాని ఇల్లు తాళం వేసి వెళ్లేటప్పుడు ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు గాని డబ్బులు గానీ జాగ్రత్తగా మీ వెంట తీసుకు వెళ్ళగలరనీ మల్యాల ఎస్ఐ ఏ. నరేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో నిలవ ఉన్న

### వర్షం నీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్



ఇబ్రహీంపట్నం జూలై 26 (ప్రజామంటలు):
ఇబ్రహీంపట్నం గ్రామంలో నిల్వ ఉన్న డ్రైనేజీ మురుగునీరు పరిశీలించి, ఆగి ఉన్న నీరుని ఎప్పటికప్పుడు, శుభ్రం, పరచాలని, నిల్వ ఉండకుండా చూడాలని మండల అధికారులకు గ్రామ పంచాయతీ సెక్రెటరీ సూచించారు. అనంతరం రోడ్లపై గాని, డ్రైనేజీ, వ్యవస్థ, ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తు, ఉండాలని , గ్రామంలో వీధి వీధి శానిటేషన్ , బ్లీచింగ్ పౌడర్, నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమములో ఆర్డీవో శ్రీనివాస్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎద్దండి గోదావరి నది పరివాహక ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్ బి. సత్య ప్రసాద్

జగిత్యాల జూలై 26 (ప్రజామంటలు):
ప్రస్తుతం గత వారం రోజులుగా కూరుస్తున్న వర్షాల దృష్ట్యా వాతావరణ శాఖ వారు మరో నాలుగు రోజులు వర్షాలు ఉన్నవని ప్రకటించినందున జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సూచించారు. వర్ష సూచన ఉన్న దృష్ట్యా వాగులు పొంగి పొర్లి చెరువులు కుంటలు నిండుకుండ లాగా ఉన్నాయి కావున ప్రమాదకరంగా ఉన్న చెరువులు, కుంటలు వద్దకు పిల్లలు, యువత ఎవరూ చెరువుల వైపు వెళ్ళొద్దు అని అన్నారు. చెరువుల వద్ద మరియు వాగుల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాల్సిందిగా సూచించారు. వర్షానికి ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మట్టి ఇండ్లు కూలిపోయే అవకాశం ఉంటుందని అందులో నివసించే వారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తక్షణ సహాయం కోసం కు డయల్ 100 సమాచారం ఇవ్వాలని కోరారు. పోలీసు అధికారులు మరియు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని వర్షాల దృష్ట కరెంటు స్తంభాల దగ్గర కు ఎవరు వెళ్లకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ, ఎమ్మార్వో, ఎంపీడీవో, వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



**జగిత్యాల లైన్స్ క్లబ్ అధ్యక్షులు తాటిపాముల వినోద్ కుమార్ ఇంటర్నేషనల్ లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఫ్యాబ్రిసీఓ ఒలివియా నుండి సేవ పురస్కారంకు గాను ప్రెస్సిడెన్షియల్ పిన్ ఈరోజు హైదరాబాద్ కాంక్లేవ్ సమావేశంలో స్వీకరించారు. పాల్గొన్న ప్రధాన కార్యదర్శి లయన్ వడ్లగట్ట శంకర్ మరియు కోశాధికారి లయన్ గుండేటి గంగాధర్, లయన్ గుబ్బం బాపురెడ్డి, లయన్ తన్నీరు రాజేందర్ లు**

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్



జగిత్యాల జులై 26 (ప్రజామంటలు):
వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వంటివి ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం డ్రై డే కార్యక్రమంలో భాగంగా జగిత్యాల మున్సిపల్ ఛైర్పర్సన్ 3వ వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె స్థానికులతో మాట్లాడుతూ.... ఇళ్లలో వాడే కుండీలలోని నీటిని రెండు రోజులకొకసారి మార్చాలని, అలాగే కలి స్థలాల్లో ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉంచకూడదని, కొబ్బరిబొండాలు, ప్లాస్టిక్ వంటి వస్తువులు ఇళ్ల పరిసరాల్లో వుంచకుండా చూడాలని సూచించారు. కాలువలకు అడ్డంగా రాళ్లను పెట్టడం వల్ల నీరు నిల్వ వుంటుందని, వాటిని వెంటనే తొలగించాలని అధికారులకు ఆదేశించారు. మున్సిపల్ అధికారులకు రోడ్లు, కాలువలను రోజూ శుభ్రం చేయాలని, ఎక్కడా చెత్త కనిపించకూడదని, ఎప్పటికప్పుడు చెత్తను డంపింగ్ యార్డుకు తరలించాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, శానిటేషన్ అధికారులు, శానిటేషన్ సిబ్బంది, వార్డు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ సూపరింటెండెంట్ తో చిలకలగూడ ఎస్హెచ్ఓ భేటి



సికింద్రాబాద్ జూలై 26 (ప్రజామంటలు): గాంధీ ఆసుపత్రి నూతన సూపరింటెండెంట్ గా ఇటీవల పదవీ బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ సీహెచ్ఎన్ రాజకుమారి ని శుక్రవారం చిలకలగూడ పోలీస్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ అనుదీప్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా సూపరింటెండెంట్ కు పూలమొక్కను అందించిన సీఐ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. గాంధీ ఆసుపత్రి ప్రాంతంలో శాంతి భద్రతలు, బందోబస్తు తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో చిలకలగూడ ఎస్.ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# జమ్మికుంట పేరు పెద్ద ఊరు దిబ్బ

## పట్టించుకోని పాలక వర్గం...!

**వందల కోట్ల నిధులు కేటాయించిన నాసిరక పనులతో**

**ఎక్కడ వేసిన గొంగడి అక్కడే**

**పత్రికలో వరుస కథనాలు వస్తున్నా దున్నపోతు మీద వర్షం కురిసినట్టే**

**జమ్మికుంట మున్సిపాలిటీలో పట్టణ నడిబొడ్డున పరిస్థితి ఇది**

**ద్విచక్ర వాహనం లేని నాయకులు నేడు ఇన్నోవా, థార్ లలో తిరుగుతున్న పరిస్థితి**




జమ్మికుంట (ప్రజామంటలు):




వందల కోట్ల రూపాయలు జమ్మికుంట మున్సిపాలిటీ అభివృద్ధికి కేటాయించినప్పటికీ కనీస సౌకర్యాలు కల్పించ లేనటువంటి పరిస్థితి అవుపడుతున్నది. రోడ్ల పరిస్థితి చాలా అధ్వానంగా మారిపోయింది, వర్షం పడితే మన పాలకవర్గం పనితీరు బయటపడుతుంది, తినడానికి తిండికి లేనివారు నాయకులుగా ఎదిగి ఇన్నోవాలు, మహేంద్ర తార్ వాహనాలు వాడుతున్నారు అంటే వాళ్లు ప్రజాసేవలో ఎంత నిమగ్నమయ్యారో మనకు అర్ధమవుతుంది. చినుకు పడితే జమ్మికుంట మున్సిపాలిటీ పరిస్థితి చిత్తడి గానే మారుతుంది. పట్టించుకున్న నాధుడే లేడు, జమ్మికుంట గురించి పత్రికల్లో వరుస కథనాలు రాస్తున్నప్పటికీ " ఎవడికి పుట్టినావు బిడ్డ అంటే ఎక్కి ఎక్కి ఏడ్చినట్టు ఉంది " అస్సలు మున్సిపల్ పాలకవర్గంలో, అధికారుల్లో చలనమే లేకుండా పోతుంది జమ్మికుంట నడిబొడ్డున బస్టాండ్ ఎదురుగానే విపరీతమైన రోడ్లకు గుంతలు పడి రోడ్ యాక్సిడెంట్లు అవుతూ ప్రజలు ప్రమాద బారిన పడుతున్నప్పటికీ అస్సలు పట్టించుకున్న నాథుడే లేడు. ఎన్నో మార్లు మున్సిపల్ అధికారులకు విన్నవించుకున్నప్పటికీ కూడా మాకేం పని అన్నట్టు ఉంది పరిస్థితి, ఇప్పటికైనా జమ్మికుంట మున్సిపాలిటీ ప్రజలారా మనం పడుతున్నటువంటి అవస్థలు మీరు చూస్తూనే ఉన్నారు, కౌన్సిలర్ లు చైర్మన్లు ఏ స్థాయిలో వాళ్ల వ్యక్తిగత ఎదుగుదల జరిగిందో మన కళ్ళ ముందు అగుపడుతున్న సాక్ష్యం ఇది, పట్టణ అభివృద్ధి పక్కకు పెట్టి గెలిపించిన ఓటర్ల కష్టాలను పట్టించుకోకుండా వ్యక్తిగత అభివృద్ధి ఎజెండాగా పనిచేస్తున్నారు ఇప్పుడు ఉన్నటువంటి నాయకులు. ద్విచక్ర వాహనం లేని నాయకులు నేడు ఇన్నోవా, థార్ లలో తిరుగుతున్న పరిస్థితి. కాబట్టి ప్రజలారా మన ఇబ్బందులు పట్టించుకోని ఈ నాయకులకు రానున్న ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెడితే తప్ప వీరు మన ప్రజల్ని పట్టించుకోరు అని ప్రజలు భావిస్తున్నారు.

## భారాస విద్యార్థి విభాగం ఎస్.ఆర్.ఆర్. ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల (అటానమస్) అధ్యక్షుడిగా నాయిని అన్వేష్



చిగురుమామిడి జూలై 26 (ప్రజామంటలు): భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఎస్.ఆర్. ఆర్. ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల (అటానమస్) అధ్యక్షుడిగా నాయిని అన్వేష్ ను నియమిస్తూ బి.ఆర్.ఎస్.వి. శాతవాహన యూనివర్శిటి ఇంచార్జి చుక్క శ్రీనివాస్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అన్వేష్ మాట్లాడుతూ.... విద్యార్థుల సమస్యల పరిష్కారం కొరకై కృషి చేస్తామని అన్నారు. నా నియామకానికి సహకరించినందుకు కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్, బి.ఆర్.ఎస్.వి. రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్, కరీంనగర్ శాసన సభ్యులు గంగుల కమలాకర్, బి.ఆర్.ఎస్. పార్టీ జిల్లా అధ్యక్షులు జి.వి. రామక్రిష్ణా రావు, బి.ఆర్.ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, బి.ఆర్.ఎస్.వి. జిల్లా అధ్యక్షులు పొన్నం అనిల్ కుమార్ గౌడ్, ద్యావ మధుసూదన్ రెడ్డి, బి.ఆర్.ఎస్.వి. శాతవాహన యూనివర్శిటి ఇంచార్జి చుక్క శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## రుణమాఫీ డబ్బులు మిత్తిలకే పోతున్నాయి

### - ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీశ్‌రావు


హైదరాబాద్ (ప్రజామంటలు):

రైతు రుణమాఫీ విషయంలో ఇచ్చిన మాట తప్పి.. ఆలస్యం చేయడం వల్ల రైతులకు కొత్త సమస్యలు మొదలయ్యాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మండిపడ్డారు. ఏడు నెలల వడ్డీపై రైతులను బ్యాంకులు వేధిస్తున్నాయని చెప్పుకొచ్చారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వంపై ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దీనిపై వెంటనే ప్రభుత్వం స్పందించిన రైతులకు అండగా నిలబడాలని మాజీ మంత్రి డిమాండ్ చేశారు. ఎక్స్ వేదికగా హరీష్ రావు స్పందిస్తూ.. డిసెంబర్ 9న రైతు రుణమాఫీ చేస్తామన్న మాట తప్పి, 7 నెలల తర్వాత ఆ పక్రియను ప్రారంభించడం వల్ల రైతులకు కొత్త సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. ముందుగా ఏడు నెలల వడ్డీ చెల్లించాకే, రుణ మాఫీ చేస్తామని బ్యాంకర్లు వేధిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు.ప్రభుత్వం చెప్పిన రుణమాఫీ దేవుడెరుగు, వడ్డీ చెల్లించేందుకు కొత్తగా అప్పులు చేయాల్సి వస్తుందని బాధపడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి డిసెంబర్ నుంచి జూలై దాకా వడ్డీని తామే భరిస్తామని, రైతుల నుంచి వసూలు చేయవద్దని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం శివంపేట్ మండలానికి చెందిన ఒక రైతు క్రాప్ లోన్‌ను, రూ.9000 మిత్తి కట్టించుకున్నాకే క్లోజ్ చేశారన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలానికి చెందిన రైతులకూ ఇదే పరిస్థితి ఎదురైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. తనకు రైతులు పంపిన విజ్ఞప్తులను ప్రభుత్వ పరిశీలనకు పంపుతున్నానని... పరిష్కరించాలని కోరుతున్నట్లు హరీష్‌రావు ట్వీట్ చేశారు. లక్ష రూపాయల రుణాలు మాఫీ అని ప్రకటించినప్పటికీ కొన్ని చోట్ల మాత్రం మొత్తం రుణాలు మాఫీ కాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు ఏర్పాడ్డాయి. ఓ రైతులు లక్ష రూపాయల రుణం ఉండగా కేవలం మూడు వేలు మాత్రమే మాఫీ అయినట్లు తెలుస్తోంది. మరికొన్ని చోట్ల బ్యాంకులు వడ్డీలు వసూలు చేస్తున్నట్లు సమాచారం. దీంతో రైతులు ఏం చేయాలో తెలియక అయోమయంలో ఉండిపోయే పరిస్థితి ఏర్పడింది. కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ విధానం మరోమారు బయటపడిందని హరీశ్‌రావు విమర్శించారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పూర్తిగా విఫలమైందని, ప్రైవేటు బీమా కంపెనీలకు లబ్ది చేకూర్చడానికే దాన్ని వాడుకుంటున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ జైరామ్ రమేశ్ చేసిన వ్యాఖ్యలను ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు.రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అదే పథకానికి రెడ్ కార్పెట్ పరిచి అమలు చేసేందుకు సిద్ధంగా ఉందని ఆక్షేపించారు. అదానీకి భాజపా దోచిపెడుతుందని రాహుల్ గాంధీ అంటే.. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అదానీతో రూ.వేల కోట్ల ఒప్పందాలు కుదుర్చుకుంటోందన్నారు. దిల్లీ కాంగ్రెస్ చెబుతున్నది నిజమా? తెలంగాణ కాంగ్రెస్ చెబుతున్నది నిజమా?..ఏది వాస్తవమో స్పష్టత ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## గాంధీలో ట్రీట్మెంట్ పొందుతూ ఉగ్రవాది సయ్యద్ మక్బూల్ మృతి

### డెడ్ బాడీని నాసిక్ కు తరలించిన పోలీసులు

సికింద్రాబాద్ జూల్కె 26 (ప్రజామంటలు):



గాంధీలో చనిపోయిన టెర్రరిస్ట్ సయ్యద్ మక్బూల్

దిల్సుఖ్నగర్ బాంబు బ్లాస్ట్ కేసులో నిందితుడు ఇండియన్ ముజాహిద్దీన్ కు చెందిన ఉగ్రవాది సయ్యద్ మక్బూల్ (52) ట్రీట్మెంట్ పొందుతూ గాంధీ ఆసుపత్రిలో మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...చర్లపల్లి జైలు లో జీవిత ఖైదు గా ఉన్న సయ్యద్ మక్బూల్ కు దేశ వ్యాప్తంగా జరిగిన పలు బాంబు దాడుల్లో హస్తం ఉన్నట్లు అప్పట్లో ఎన్.ఐ.ఏ గుర్తించింది. దిల్ సుఖ్ నగర్ బ్లాస్ట్ కేసులో గత ఏడాది జీవిత ఖైదును ఢిల్లీ కోర్టు విధించగా, తీహార్ జైలు కు తరలించారు, అయితే తెలంగాణ లో నమోదైన కేసుల కారణంగా తీహార్ జైలు నుంచి ట్రాన్సిట్ వారెంట్ పై ఆరు నెలల క్రితం హైదరాబాద్ లోని చర్లపల్లి జైలుకు అధికారులు తీసుకువచ్చారు. అనారోగ్యం కారణంగా సయ్యద్ ను గాంధీ ఆసుపత్రికి తరలించగా, ట్రీట్మెంట్ పొందుతూ చనిపోయాడు. గాంధీలో పోస్టు మార్టం ముగిసిన తర్వాత సయ్యద్ మక్బూల్ డెడ్ బాడీని ఆయన స్వగ్రామం మహారాష్ట్ర లోని నాసిక్ కు పోలీసులు తరలించారు.

## "విద్యా రంగానికి బడ్జెట్‌లో ఇంత తక్కువ నిధులా?

### డిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. లింగారెడ్డి




జనగామ జూలై 26 (ప్రజామంటలు): విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో తక్కువ నిధులు కేటాయించడం విద్యారంగంపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. లింగారెడ్డి రెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల జనగామలో జిల్లా అధ్యక్షులు బి. చొక్కయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత పదేళ్ళుగా ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురై విధ్వంసమైన విద్యారంగానికి ప్రభుత్వం కేటాయించిన 7.31 శాతం నిధులు ఏ మూలకు సరిపోవన్నారు. అరకొర నిధులతో విద్యారంగాన్ని ఎలా మెరుగుపరుస్తారో అర్థం కావడం లేదన్నారు. విద్యారంగం బాగుపడి, ప్రజల బిడ్డలకు మెరుగైన విద్య అందాలంటే తప్పకుండ బడ్జెట్ లో 20 శాతం నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా ప్రభుత్వంగా చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధిలో విద్యా ప్రాధాన్యతను గుర్తించి ఆమేరకు నిధులు కేటాయించక పోవడం శోచనీయమన్నారు. ప్రాథమిక పాఠశాలల్లోని 1నుండి 3 తరగతులను అంగన్ వాడీ కేంద్రాలకు అప్పగించే ఆలోచనను ప్రభుత్వం మానుకొని, అంగన్ వాడీలనే ప్రాథమిక పాఠశాలలో కలిపి పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టాలన్నారు. ప్రతి ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయ పోస్టును కేటాయించాలని, బదిలీ అయినా సబుస్ట్యూట్ లేని కారణంగా రిలీవు కాని ఎస్జీటీ ఉపాధ్యాయులను విద్యా వాలెంటీర్లను నియమించి రిలీవు చేయాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వి. దివాకర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధర్మకంచలో ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేస్తున్న నరెందర్ గౌడు పై చర్యలు తీసుకోవాలని, డిప్యుటేషన్ కాలం పూర్తైనా జిల్లా విద్యా కార్యాలయంలో అక్రమంగా ఏపిఓ గా కొనసాగుతున్న కీర్తి శ్రీధర్ ని రిలీవు చేసి పాఠశాలకు పంపించాలని, ఈ విషయంలో పై అధికారుల ఆదేశాలను పాటించాలని జిల్లావిద్యా శాఖాధికారిని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు షరీఫ్, దూడయ్య, యాదయ్య వివిధ మండలాల బాధ్యులు డి. శ్రీనివాస్, యం. ఆంజనేయులు, టి. శ్రీనివాసులు యండి. అప్సర్ తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లి ఘటనలో ఎవ్వరినీ వదలబోం

### రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా

రాయచోటి, జులై 26 (ప్రజామంటలు):

అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్‌కలెక్టర్ కార్యాలయంలో దస్త్రాల దహనం కేసులో విచారణ కొనసాగుతోందని రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా తెలిపారు. ఇందులో ఎవరున్నా వదిలే ప్రసక్తి లేదన్నారు. మదనపల్లె నుంచి విజయవాడ వెళ్తూ అన్నమయ్య జిల్లా కలెక్టరేట్‌ను సందర్శించిన ఆయన.. అధికారులతో సమావేశమై రెవెన్యూశాఖ రికార్డులపై పలు సూచనలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. మదనపల్లె ఘటనపై 4 బృందాలు విచారణ చేస్తున్నాయని తెలిపారు. వైకాపా నాయకుడు మాధవరెడ్డి ఇప్పటికే పరారయ్యారు. ఏడుగురిని విచారిస్తున్నాం. ఫోరెన్సిక్ నివేదిక రాగానే అన్ని నిజాలు తెలుస్తాయి. కార్యాలయంలో పనిచేసే సిబ్బందిపై అనుమానం ఉంది. త్వరలోనే శాఖపరమైన చర్యలు తీసుకుంటాం. కొందరు ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు పడుతుంది. మరికొందరిని అరెస్ట్ చేసే అవకాశముంది. మంటల్లో దగ్ధమైన రికార్డుల రికవరీకి ప్రయత్నం చేయొచ్చు. కలెక్టరేట్, తహసీల్దార్ కార్యాలయాల్లో లావాదేవీల రికార్డులను పరిశీలించాం. 20 ఏళ్ల తర్వాత డీ పట్టాలు ఫ్రీహోల్డ్ అవుతాయనే ఘటన జరిగినట్లు అనుమానిస్తున్నాం. అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో 21.16లక్షల ఎకరాలు ఫ్రీ హోల్డ్ అయ్యాయి. అందులో 4,400 ఎకరాలకు రిజిస్ట్రేషన్ జరిగింది. ఫ్రీహోల్డ్‌పై ఆయా జిల్లాల కలెక్టర్లు విచారణ చేపట్టారని సిసోదియా తెలిపారు.

## నివాస స్థలాలకై ఉద్యమ బాట పట్టనున్న కలం వీరులు



జగిత్యాల జులై 26 (ప్రజామంటలు):

సొంతగూడు కోసం స్థానిక విలేకరులు గత కొన్ని సంవత్సరాలుగా ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఇదిలా ఉండగా రేపు మాపు అంటూ ప్రజా ప్రతినిధులు మాటలతోనే కాలం వెల్లబుచ్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విలేకరులకు గతంలో పలు స్థలాల్లో నివాస స్థలాలకై చూపడం తిరిగి ఆ స్థలాలను వేరే వాటికి కేటాయించడం ఒక ప్రహసనంగా మారింది. ఇదిలా ఉండగా ధరూర్ క్యాంపులోని ఓ స్థలము ఖరారు చేసి విలేకరులకు ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. కాగా ఆ స్థలం ఇప్పుడు ఐటిఐ కోసం ప్రతిపాదనలు పంపడంతో విలేకరుల ఆశల మీద చన్నీళ్లు చల్లినట్లు అయింది. ప్రస్తుత ప్రభుత్వం విలేకరులకు నివేషణ స్థలాలు ఇవ్వాలని ఉన్నప్పటికీ స్థానికంగా సరియైన స్థలం లభ్యం కాకపోవడంతో విలేకరులు శుక్రవారం సమావేశమై ప్రజా ప్రతినిధులను కలిసి వినతి పత్రాలతో తమ గోడు వెళ్ళబుచ్చుకోవాలని తీర్మానించుకున్నారు. నివాస స్థలాలు పొందే వరకు వివిధ రూపాల్లో తమ ఆకాంక్షల్ని కార్యరూపం తాలుస్తామని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## జ్యోతి హైస్కూల్ లో ఘనంగా కార్గిల్ విజయ్ దివస్

జగిత్యాల జులై 26 (ప్రజామంటలు):

పట్టణంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటి అకాడమీలో "కార్గిల్ విజయ్ దినోత్సవము ను పురస్కరించుకొని కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికుడు, పాఠశాల డైరెక్టర్ శ్రీ బియ్యాల హరిచరణ్ రావు కార్గిల్ యుద్ధం గురించి , సైనికుల యొక్క గొప్పతనం వారు చేసిన త్యాగాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1999, మే 3న కార్గిల్ జిల్లాలో నియంత్రణ రేఖ వెంబడి భారత్, పాకిస్థాన్ మధ్య కార్గిల్ యుద్ధం ప్రారంభమయింది. దీనిని భారత సైన్యం ఆపరేషన్ విజయ్ అనే కోడ్ నేమ్ ను పెట్టుకుంది. అంతటి చలిలో, మంచు పర్వతాల్లో దాదాపు 60 రోజులపాటూ జరిగిన యుద్ధంలో ఇరుదేశాల సైనికులు చాలామంది చనిపోయారు. 527 మంది భారత సైనికులు అమరులయ్యారు. చివరికి జూలై 26న భారత భూభాగంలోకి ప్రవేశించిన పాకిస్తాన్ సైన్యాన్ని తిప్పికొట్టి, భారతదేశ భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవడం ద్వారా భారత్ విజయం సాధించింది. అందువల్ల ప్రతిఏటా జూలై 26 కార్గిల్ విజయ దినోత్సవం జరుపబడుతుందని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత దేశభక్తిని పెంపొందించే మరియు సైనికుల యొక్క గొప్పతనాన్ని వివరించే నినాదాలు చెప్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరిచరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనికారావు, అజిత ఉపాధ్యాయ బృందం, స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## మరోమారు ఉదారత చాటుకున్న లోకేశ్

### విదేశాల్లో మెడికల్ స్టూడెంట్‌కు వ్యక్తిగత సాయం


అమరావతి,జూలై26 (ప్రజామంటలు):

ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. విదేశాల్లో చదువుతున్న తమ కుమార్తెకు పీజు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నామంటూ ఆ కన్న తండ్రి ప్రజా దర్బార్‌లో వినతి పత్రాన్ని సమర్పించారు. దీనిపై నారా లోకేశ్ వెంటనే స్పందించారు. ఆయన.. తన వ్యక్తిగత నగదును ఆ విద్యార్థిని చదువు కోసం చెక్కు రూపంలో అందజేశారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని చినకాకానికి చెందిన గండికోట కార్తీక.. ఉజ్బెకిస్థాన్‌లోని తాష్కెంట్ మెడికల్ అకాడమీలో మెడిసిన్ జనరల్ ప్రాక్టీషనర్ (ఫిజీషియన్) కోర్సు 4వ సంవత్సరం చదువుతోంది. అయితే గత జగన్ ప్రభుత్వం విధించిన అడ్డగోలు నిబంధనల కారణంగా కార్తీకకు విదేశీ విద్యకు ఎటువంటి సాయం అందలేదు. దీంతో ఆమె ఉజ్బెకిస్థాన్ వెళ్ల లేకపోయింది. అలాంటి వేళ.. మధ్య తరగతి కుటుంబానికి చెందిన తమ బిడ్డ చదువుకు సాయం అందించాలంటూ.. ఇటీవల కార్తీక తండ్రి శ్రీనివాసరావు ప్రజాదర్బార్లో వినతిపత్రం అందజేశారు. దీనిపై వెంటనే సంబంధిత విద్యార్థిని వివరాలు తెలుసుకోవాల్సిందిగా తన వ్యక్తిగత సిబ్బందిని మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు.

## బిఆర్ఎస్ కాళేశ్వరం విహారయాత్ర ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విమర్శ

హైదరాబాద్,జూలై26 (ప్రజామంటలు): బీఆర్ఎస్ లీడర్లంతా కాళేశ్వరం విహార యాత్రకు వెళ్లారని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విమర్శించారు. కుంగిన పిల్లర్లు చూసి కేటీఆర్ మాట్లాడాలన్నారు. కాళేశ్వరం అప్పులకు కేసీఆరే బాధ్యుడన్నారు. 30 వేల కోట్ల ఖర్చు అయ్యే ప్రాజెక్టుకు లక్షా 20 వేల కోట్లు ఖర్చు చేశారని ఫైరయ్యారు. వాస్తవాలను కప్పి పుచ్చుకోవడానికే విహారయాత్రల పేరుతో డ్రామాలు ఆడుతున్నారని చెప్పారు. చేసిన తప్పులకు శిక్ష తప్పదన్నారు జీవన్ రెడ్డి. ఇప్పటికైనా కేసీఆర్ వాస్తవాలు గ్రహించి..తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. ఇవాళ కాళేశ్వరం పర్యటనలో భాగంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు భాగంగా కన్నెపల్లి పంప్ హౌస్, మేడిగడ్డ ప్రాజెక్ట్ సందర్శించిన సంగతి తెలిసిందే.

# పెట్టుబడులకు గమ్యంగా ఎపిని నిలిపా



**రూ.1667 కోట్లలో పట్టిసీమ ప్రాజెక్టు పూర్తి**

**పోలవరం కోసం రూ.11,762 కోట్లు కేటాయించాం**

**టిడిపి కొనసాగివుంటే 2021 కల్లా పోలవరం పూర్తయ్యేది**

**రాజధానితో రూ.3లక్షల కోట్ల ఆస్తి, 7లక్షల ఉద్యోగాలు వచ్చేవి**

**జగన్ రాకతో పరిస్థితి అంతా తారుమారైంది**

**జగన్ రూ.9.74 లక్షల కోట్ల అప్పులు చేసి పెట్టారు**

**సేవల రంగం అభివృద్ధి చెందితేనే పురోగతి సాధ్యం**

**వైకాపా ఆర్థిక అవకతవకలపై చంద్రబాబు శ్వేతపత్రం విడుద**

అమరావతి,జూలై26 (ప్రజా మంటలు):
విభజిత ఎపిలో 2014-19 మధ్య పెట్టుబడులకు చిరునామాగా ఆంధ్రప్రదేశ్‌ను నిలిపామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించామని.. రూ.16లక్షల కోట్లకు ఎంవోయూలు కుదుర్చుకున్నామని చెప్పారు. రూ.5లక్షల కోట్లతో పరిశ్రమల ఏర్పాటుకు పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. అయితే వైకాపా అధికారంలోకి వచ్చాక ఆదాయం తగ్గి అప్పులు పెరిగాయని చెప్పారు. రూ.9.74 లక్షల కోట్ల అప్పులు చేశారన్నారు. తలసరి అప్పు రూ.1.44లక్షలుగా ఉందని చెప్పారు. వైకాపా హయాంలో జరిగిన ఆర్థిక అవకతవకలపై శాసనసభలో ఆయన శ్వేతపత్రం విడుదల చేశారు. తమపై ప్రజల పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయబోమని చంద్రబాబు తెలిపారు. విభజన జరిగినప్పుడు చాలా సమస్యలు వచ్చాయి. గతంలో పింఛన్లు కూడా రావనే పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రంలో పట్టణ ప్రాంతాలు చాలా తక్కువగా ఉన్నాయి. దీంతో ఆదాయం తక్కువ వస్తోంది. సమైక్యాంధ్రప్రదేశ్‌లో ఏపీకి 46 శాతం, తెలంగాణకు 54 శాతం ఆదాయం వచ్చింది. కంపెనీలు, ఆస్తులు హైదరాబాద్‌లో ఉన్నాయి. పునర్విభజన చట్టంలోని షెడ్యూల్ 9, 10 సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు. సేవల రంగం అభివృద్ధి చెందితే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుంది. సేవల రంగం తెలంగాణకు వెళ్తే ఏపీకి వ్యవసాయం వచ్చింది. రాష్ట్రానికి సుదీర్ఘ తీర ప్రాంతం ఉండటం కలిసొచ్చే అంశం. అభివృద్ధి చేస్తే ఏపీ కూడా తెలంగాణతో సమానంగా ముందుకెళ్తుందని అన్నారు. పోలవరం పూర్తి చేస్తే ప్రతి ఎకరాకు సాగు నీరందుతుది. రూ.1667 కోట్లు ఖర్చు చేసి పట్టిసీమ ప్రాజెక్టు పూర్తి చేశాం. పట్టిసీమ పూర్తి చేయడం వల్ల రూ.44 వేల కోట్ల ఆదాయం వచ్చింది. నాకు పేరొస్తుందని వైకాపా పాలనలో పట్టిసీమ ను కూడా సరిగా నిర్వహించలేదు. విజయవాడ, రాజమహేంద్రవరం, తిరుపతి, కడప విమానాశ్రయాలు అభివృద్ధి చేశాం. రాష్ట్రంలో 8 లక్షల మందికి నైపుణ్య శిక్షణ ఇచ్చాం. విశాఖ-చెన్నై, చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్లను అభివృద్ధి చేశాం. ఎన్ని ఇబ్బందులున్నా గతంలో సంక్షేమానికి బడ్జెట్‌లో 34 శాతం ఖర్చు చేశాం. పోలవరం ప్రాజెక్టు కోసం రూ.11,762 కోట్లు కేటాయించాం. తెదేపా అధికారంలో కొనసాగి ఉంటే 2021 నాటికి పోలవరం పూర్తయ్యేది. పోలవరంపై కేంద్రం నిపుణుల కమిటీ వేసింది. ప్రాజెక్టుకు ఇబ్బందులు లేకుండా ఉండాలంటే కొత్త డయాఫ్రం వాల్ నిర్మించాలని వారు సూచించారు. ఇప్పుడు రూ.990 కోట్లతో కొత్త డయాఫ్రం వాల్ కట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. పోలవరం పూర్తయి ఉంటే రూ.45వేల కోట్ల ఆదాయం వచ్చేది. న్యూ ఎపిక్ సెంటర్ ద్వారా అమరావతి అభివృద్ధి చేస్తాం. గత అభివృద్ధి కొనసాగితే ఏఐకి రాజధాని నిలయంగా మారేది. అమరావతికి 30వేల మంది రైతులు 34,400 ఎకరాలు ఇచ్చారు. రాజధానిలో అభివృద్ధి కొనసాగి ఉంటే రూ.3లక్షల కోట్ల ఆస్తి, 7లక్షల ఉద్యోగాలు వచ్చేవి.
అమరావతికి పూర్వ వైభవం తీసుకొస్తాం. గతంలో పరిశ్రమల ద్వారా 7.72లక్షల ఉద్యోగాలు సృష్టించాం. వేగంగా అభివృద్ధి చెందే రాష్ట్రాల్లో రెండో స్థానంలో నిలిచాం. తలసరి ఆదాయం 13.2 శాతానికి తీసుకురాగలిగాం. గత ఐదేళ్లలో వ్యవసాయంలో వృద్ధి రేటు 5.7 శాతం, సేవల రంగంలో 2 శాతం తగ్గింది. వృద్ధి రేటు 13.5 నుంచి 10.5 శాతానికి పడిపోయింది. దీంతో జీఎస్‌డీపీ కంట్రిబ్యూషన్ రూ.6.94 లక్షల కోట్లు తగ్గింది. రాష్ట్రానికి వచ్చే ఆదాయం కూడా రూ.76,195 కోట్లు తగ్గిపోయిందన్నారు. ఇసుక అక్రమాల ద్వారా రాష్ట్రానికి రూ.7వేల కోట్లు, గనుల దోపిడీ ద్వారా రూ.9,750 కోట్ల నష్టం జరిగింది. గత ప్రభుత్వం కేంద్ర పథకాలను సరిగా వినియోగించలేదు. స్థానిక సంస్థలకు కేంద్రం కేటాయించిన నిధులను మళ్లించారు. స్టేట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టి అప్పులు చేశారు. 33 విభాగాల్లో ఉన్న రూ.4,700 కోట్లు మళ్లించారు. స్పెషల్ మార్జిన్ పేరుతో రూ.20,676 కోట్లు ఏపీఎస్‌బీసీఎల్‌కు మళ్లించారు. ఏఆర్‌ఈటీ పెట్టి రూ.14,275 కోట్లు మళ్లించారు. 15 ఏళ్ల ఆదాయం మళ్లించేందుకు ఏఆర్‌ఈటీ పెట్టారు. విశాఖపట్నంలో రూ.1,942 కోట్ల విలువైన ఆస్తులు తాకట్టు పెట్టారు. దాదాపు రూ.40వేల కోట్ల విలువైన ఆస్తులను కబ్జా చేశారు. స్థానిక సంస్థల నుంచి రూ.3,142 కోట్లు, డిస్కంల నుంచి రూ.2,66 కోట్లు, ప్రభుత్వ ఉద్యోగుల సేవింగ్స్ రూ.5,243 కోట్లు మళ్లించారని చంద్రబాబు వివరించారు. ప్రజల జీవన ప్రమాణాలను ఏవిధంగా పెంచాలనేది ఆలోచిద్దామని సభ్యులను ఉద్దేశించి సీఎం అన్నారు. ప్రపంచంలోని ఉత్తమ విధానాలను అవలంబిద్దామని.. వినూత్నమైన విధానాలతో రాష్ట్రాన్ని బాగుచేద్దామని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్‌లోని అన్ని హామీలను అమలు చేస్తాం. అటు కేంద్ర ప్రభుత్వ సాయం.. ఇటు మనం కూడా కష్టపడి ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు ముందుకెళ్లాలి. గత పాలకులు రాష్ట్రానికి ఎంత అన్యాయం చేశారో ప్రజలకు తెలియాలి. అందుకే శ్వేతపత్రాలు విడుదల చేశాం. ఏపీని మళ్లీ రీబిల్డ్ చేయాలి. ప్రజలు పెట్టిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా మనమంతా అనునిత్యం పనిచేయాలని సీఎం కోరారు.

## భూదందాలు బయటపడుతున్నాయ్

### ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

అమరావతి,జూలై26 (ప్రజా మంటలు):
గత ప్రభుత్వ మంత్రులు, ఎమ్మెల్యేల భూ దందాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని టీడీపీ సీనియర్ నేత, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. మదనపల్లిలో ప్రిన్సిపల్ సెక్రటరీ సిసోడియా స్వయంగా ఫిర్యాదులు స్వీకరించారని, అక్రమాలు బయటపడతాయని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైల్స్ దగ్ధం చేశారని అన్నారు.. మరి ఎవరికి సంబంధం ఉందో చెప్పాలి‘ అని సోమిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మొన్నటిదాకా తమరే అధికారంలో ఉన్నారని, బీజేపీలో చేరాలని ప్రయత్నం చేశారని, ప్రయత్నం బెడిసికొట్టిందని సోమిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. అధికారం కోసం తప్పుడు పనుల నుంచి తప్పించుకోవడానికి వైసీపీ నేతలు బీజేపీ వైపు చూస్తున్నారని విమర్శించారు. చేసిన పాపాలకు శిక్ష తప్పదని ఆయన హెచ్చరించారు. ప్రజలు ఇటువంటి దుర్మార్గుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, అసెంబ్లీ ఎగ్గొట్టేందుకు ఢిల్లీ పారిపోయారని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. శ్వేత పత్రాలపై మాట్లాడే దమ్ము, ధైర్యం వైసీపీ ఎమ్మెల్యేలకు లేదన్నారు. ’11 మంది ఉంటే ఏమైంది. ఒక్కరు చాలరా నిజాయితీగా మాట్లాడడానికి’ అని సోమి రెడ్డి అన్నారు.

## భూ వివాదాలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

జగిత్యాల జూలై 26( ప్రజా మంటలు)
జిల్లా స్థాయి ఎమ్మార్వో అధికారుల సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్. గురువారం కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్ లో ఎమ్మార్వో, ఆర్డీవోలతో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి సమస్య లు ప్రజా వాణి, ఫిర్యాదులు వక్ఫ్ భూములు, ప్రభుత్వ భూములు , మండల వారిగా ప్రభుత్వ భూమిని గుర్తించాలని ఎమ్మార్వో ల కు చూసించారు. ప్రతి మండల ఎమ్మార్వో ఆఫీస్ భూమి వివాదాలు, కోర్టు కేసుల్ని ఎప్పటికపుడు పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమములో జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లి ఆర్డీవో లు , మధు సూధన్, ఆనంద్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.






## గత ప్రభుత్వ హయాంలో ప్రకటన దోపిడీ

### సొంత పత్రికకు ప్రకటనల ద్వారా వందల కోట్లు

### అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో టిడిపి సభ్యుల ఆందోళన

### సభాసంఘం వేయాలన్న డిమాండ్ పరిశీలిస్తామన్న మంత్రి

అమరావతి,జూలై26 (ప్రజా మంటలు):
వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన ప్రకటనల కుంభకోణంపై హౌస్ కమిటీ వేయాలని తెదేపా ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యేలు నక్కా ఆనందబాబు, తెనాలి శ్రవణ్‌కుమార్, ధూళిపాళ్ల నరేంద్ర, బెందాళం అశోక్ మాట్లాడారు. 2019-24 మధ్య రూ.850 కోట్ల మేర పత్రికల్లో ప్రకటనలకు ఖర్చు చేశారని.. దీనిలో పక్షపాత ధోరణి ఉందని సభ దృష్టికి తీసుకొచ్చారు. ఏబీసీ (ఆడిట్ బ్యూరో ఆఫ్ సర్క్యులేషన్స్) నివేదికకు విరుద్ధంగా గత ప్రభుత్వంలో పౌరసంబంధాల శాఖ అధికారులు వ్యవహరించారని ఆరోపించారు. వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి 15 రోజులకు తమకు కావాల్సిన పత్రికలు, మీడియాలో నిబంధనలకు విరుద్ధంగా ప్రకటనలు ఇచ్చి అనుచిత లబ్ది కలిగించారన్నారు. నాటి సీఎం జగన్ సతీమణి ఆధ్వర్యంలో నడిచిన సాక్షి పత్రికకు పెద్ద ఎత్తున ప్రకటనల డబ్బు చెల్లించారని ఆరోపించారు. అనంతరం సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి దీనిపై వివరణ ఇచ్చారు. సభ్యుల డిమాండ్ మేరకు హౌస్ కమిటీ వేసే అంశాన్ని పరిశీలిస్తామన్నారు. ఈ అంశంపై స్పీకర్‌తో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. 2019-24 మధ్య ప్రకటనల్లో పక్షపాత ధోరణి వాస్తవమేనని.. దీనిపై విచారణ జరిపిస్తామని వెల్లడించారు. ఒక్క సాక్షి పత్రికకే రూ.400కోట్ల మేర కేటాయించారని మంత్రి తెలిపారు.పత్రికలకు వైసీపీ ప్రభుత్వం ప్రకటనలు ఇచ్చే విషయంలో భారీ కుంభకోణం జరిగిందని సమాచార శాఖ మంత్రి పార్థసారథి ఆరోపించారు. పత్రికల్లో ప్రకటనలు ఇవ్వడంలో పక్షపాత ధోరణి స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఒక్క సాక్షి పత్రికకే మొత్తం రూ. 420 కోట్ల అడ్వర్‌టైజ్‌మెంట్లు ఇచ్చారని, ఒక జీవోను అడ్డుపెట్టుకుని అధికారులు విచ్చలవిడిగా వ్యవహరించారని, స్పీకర్‌తో మాట్లాడి హౌస్ కమిటీ వేస్తామని మంత్రి స్పష్టం చేశారు. విజయకుమార్ రెడ్డిని రిలీవ్ చేయకుండా సీఎస్, ముఖ్యమంత్రితో మాట్లాడి చర్యలు తీసుకుంటామని, అధికారులు పక్షపాత ధోరణితో వ్యవహరించారని తేలిందని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. సర్క్యులేషన్ ప్రకారం కూడా అధికారులు వ్యవహరించలేదని, దీనిపై విచారణ చేసి.. వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. మంత్రి పార్థసారథి మాట్లాడుతూ.. సమాచార శాఖ ప్రజలు కోసం కాకుండా... జగన్ కోసం పని చేసిందని, ప్రకటనల్లో చంద్రబాబును విమర్శించారని.. ఇటువంటి ధోరణి గతంలో లేదని నక్కా ఆనంద్ బాబు అన్నారు. సాక్షికి రూ. 390 కోట్లు ఇచ్చారని, అలాగే సర్క్యు లేషన్ లేని ఇంగ్లీష్ పత్రికలకు కోట్ల రూపాయలు దోచి పెట్టారని ఆరోపించారు. ఇంగ్లీష్ మీడియా ద్వారా ఎన్నికల్లో సర్వే చేయించారని, డిజిటల్ మీడియా ద్వారా వందల కోట్లు దోచి పెట్టారని, సాక్షి ఉద్యోగులను ఇందులో పెట్టారని విమర్శించారు. ఎ డ్రీమ్ అనే చెత్త ఛానల్‌ను తీసుకు వచ్చి పదవి కట్టబెట్టారని, దేవేందర్ రెడ్డిని తీసుకువచ్చి చైర్మన్‌ను చేసి దోచి పెట్టారని నక్కా ఆనంద్ బాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కొన్ని అనుకూల మీడియాలను అడ్డుపెట్టుకుని విచ్చలవిడిగా జగన్ వ్యవహరించారని, సచివాలయాలకు, వాలంటీర్లకు సాక్షి పేపర్లు కట్టబెట్టడం చేశారని, ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం చేశారని బెందాలం అశోక్ ఆరోపించారు. దీనిపై వెంటనే హౌస్ కమిటీ వేయాలని.. సొమ్మును రికవరీ చేయాలని ఆయన కోరారు. ఐ అండ్ పీఆర్ శాఖ మంత్రిని డిపార్ట్‌మెంట్ తప్పుదోవ పట్టించిందని, సాక్షికి రూ. 292 కోట్లు, ఈనాడుకు రూ.190 కోట్లు, ఆంధ్రజ్యోతికి రూ. 21 లక్షల ప్రకటనలు ఇచ్చారని శ్రావణ్ కుమార్ అన్నారు. ఏబీసీ సర్క్యులేషన్ ప్రకారం చేయలేదని ఆరోపించారు. ఇది పెద్ద కుంభకోణమని...దీనిపై. వెంటనే విచారణ చేయాలని కోరారు. సర్క్యులేషన్ పెంచుకోవడం కోసం వాలంటీర్లు, సచివాలయం సిబ్బందికి ప్రభుత్వ సొమ్ముతో సాక్షి పత్రిక కొనిపించారని విమర్శించారు. ఈ డబ్బంతా సీఎం ఛానల్, పేపర్‌కు ఇచ్చారన్నారు. ఐదేళ్లు దోచుకున్నారని, కమిషనర్ విజయకుమార్ రెడ్డికి బదిలీ అయిందని, విచారణ పూర్తి అయ్యేవరకు ఆయనను రిలీవ్ చేయకూడదన్నారు. అడిషనల్ కమిషనర్ కస్తూరిపై చర్యలు తీసుకోవాలని, ప్రతి పథకంను నాలుగుగా విభజించి ప్రకటనలు ఇచ్చారన్నారు. జగన్ కోసం, సాక్షి మీడియాకు లాభం చేకూర్చేందుకు ప్రకటనలు ఇలా ఇచ్చారని ఆరోపించారు. జగన్ కుటుంబం అనుచిత లబ్ది పొందిందన్నారు. అనుచిత లబ్ది చేకూర్చిన సొమ్మును రికవరీ చేయాలన్నారు. ప్రభుత్వం , పాలకులు మారారని.. అధికారులు మాత్రం మారలేదని అన్నారు. ఈనాడు, సాక్షి, ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ప్రకటనలు చూస్తే పక్షపాత ధోరణి స్పష్టంగా కనిపిస్తోందని, పక్షపాత ధోరణి లేదని మంత్రి ఎలా చెబుతారని ధూళిపాళ నరేంద్ర అన్నారు. సభను తప్పుదోవ పట్టించిన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## నీతి ఆయోగ్ సమావేశ బహిష్కరణ

### ఆనాడు కెసిఆర్ బహిష్కరిస్తే విమర్శలు - కాంగ్రెస్ పార్టీది ద్వంద్వ వైఖరన్న కెటిఆర్

హైదరాబాద్,జూలై26 (ప్రజా మంటలు):నీతి అయోగ్ సమావేశ బహిష్కరణపై కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ద్వంద్వ వైఖరిని కేటీఆర్ నిలదీశారు. తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా ప్రధాని మోదీతో సమావేశాన్ని నాడు కేసీఆర్ బాయ్‌కాట్ చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ తప్పుపట్టిందని, ఇరువురు కుమ్మక్కయ్యారని ఆరోపించిందని చెప్పారు. మరి ఇప్పుడు నీతి అయోగ్ సమావేశాన్ని బహిష్కరిస్తున్నాని రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటించడంపై కాంగ్రెస్ ఏం చెబుతుందని ప్రశ్నించారు. ప్రధాని మోదీని చోటే భాయ్ ఎందుకు కలవానుకోవడం లేదు?, కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై ఎందుకు మాట్లాడాలని ఎందుకు అనుకోవడం లేదని ఎక్స్ వేదికగా నిలదీశారు. తెలంగాణ పట్ల కేంద్రం అనుసరిస్తున్న పక్షపాత వైఖరికి నిరసనగా నీతి అయోగ్ సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్టు అప్పట్లో సీఎం కేసీఆర్ ప్రకటిస్తే పీసీసీ అధ్యక్షునిగా ఉన్న ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి తప్పుపట్టారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రధానిని నిలదీయడానికి నీతి అయోగ్ సమావేశం ఒక మంచి అవకాశమని వాదించారు. ఆ సమావేశానికి సీఎం కేసీఆర్ వెళ్లాలని డిమాండ్ చేశారు. అదే రేవంత్‌రెడ్డి ఇప్పుడు సీఎంగా కేంద్ర బ్జడెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయానికి నిరసనగా నీతి అయోగ్ సమావేశాన్ని బహిష్కరిస్తు న్నట్టు బుధవారం శాసనసభలో ప్రకటించిన విషయం తెలిసిందే. నీతి అయోగ్ సిఫారసులకు కేంద్రం విలువ ఇవ్వనప్పుడు ఆ సమావేశానికి వెళ్లడంలో అర్థం లేదనే బహిష్కరిస్తున్నట్టు రెండేండ్ల కిందట సీఎం కేసీఆర్ ప్రకటించారు. మిషన్ కాకతీయకు రూ.5 వేల కోట్ల గ్రాంట్, మిషన్ భగీరథకు రూ.19,500 కోట్ల గ్రాంట్ తెలంగాణకు ఇవ్వాలని నీతి అయోగ్ చేసిన సిఫారసును కేంద్రం పట్టించుకోకపోవడంతో.. నిరసనగా నీతిఆయోగ్ సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్టు కేసీఆర్ వివరించారు. కేంద్రం వైఖరిని తప్పు పట్టాల్సింది పోయి అప్పుడు పీసీసీ అధ్యక్షునిగా ఉన్న రేవంత్‌రెడ్డి సీఎం కేసీఆర్ నిర్ణయాన్నే తప్పుపట్టారు.

## దమ్ముంటే అసెంబ్లీకి రా..చర్చిద్దాం

### అప్పులపై చర్చకు సిద్దమా జగన్

### ఎపి అసెంబ్లీలో సిఎం చంద్రబాబు సవాల్

### రాజకీయ కోసాధింపు మాకు చేతగాదని వెల్లడి

అమరావతి,జూలై26 (ప్రజా మంటలు):
దమ్ముంటే అసెంబ్లీకి రా.. ప్రతి విషయంపై అసెంబ్లీలో చర్చ పెడదాం’ అని మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి సీఎం నారా చద్రబాబు నాయుడు సవాల్ విసిరారు. అసెంబ్లీలో శ్వేతప్రతాలు పెడితే చర్చించడానికి ధైర్యం ఉంటే అసెంబ్లీకి రావాలని జగన్‌కు చంద్రబాబు సవాల్ విసిరారు. రాజకీయ కక్షసాధింపు తనకు ఇష్టం ఉండదని అయితే హత్యలు చేసి తప్పించుకుంటా మంటే ఊరుకోమని చట్ట ప్రకారం శిక్షించి తీరుతామని సీఎం హెచ్చరించారు. 2019-24 మధ్య రాష్ట్రంలో భారీగా జరిగిన ఆర్థిక నిర్వహణ లోపాలపై అసెంబ్లీలో శ్వేతపత్రాన్ని సభ ముందు సీఎం చంద్రబాబు ఉంచారు. అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో ప్రజల తలసరి ఆదాయం పెరగలేదు కానీ వైసీపీ నేతల ఆదాయం వందల వేల లక్షల రెట్లు పెరిగిపోయిందని ఆరోపించారు. ఈ రాష్ట్రంలో పెట్టుబడులు పెడితే.. పాలన మారితే మళ్లీ పీకపై కత్తిపెడతానని పారిశ్రామిక వేత్తలను మాజీ సీఎం జగన్ బయపెడుతున్నారని సీఎం చంద్రబాబు విమర్శించారు. చివరకు అమర్‌రాజా హైదరాబాద్‌కు వెళ్లిపోయేలా చేశారని మండిపడ్డారు. లూలూ షాపింగ్ మాల్‌ను తాను ఎన్నో ఇబ్బందులు పడి తీసుకువస్తే గత పాలకులు వెళ్లిపోయేలా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.వినుకొండ ఘటనలో ఇద్దరు వైసీపీ నేతలేనని స్పష్టం చేశారు. ఈ కేసులో మొత్తం 36మంది ఉన్నారని ఆరోపిస్తున్నారని ధైర్యం ఉంటే వారి పేర్లు ఇవ్వాలని అన్నారు. ఎవరైనా తప్పు చేస్తే తమ పార్టీ నేతలైనా శిక్షిస్తామని వార్నింగ్ ఇచ్చారు. హత్యలు చేసిన వారిని వదిలి పెట్టం వడ్డీతో సహ చెల్లిస్తామని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.
నేరస్తులను నేరస్తులుగానే చూస్తాం.. రాజకీయ ముసుగులో దాగనివ్వం. జగన్ మాట్లాడితే రూ.2 లక్షల 71 వేల కోట్లు బటన్ నొక్కానని అంటారు. మీరు రూ.9 లక్షల 74 వేల కోట్లు అప్పు ఏపీ కోసం తెచ్చానని చెప్పి ఏం చేశారో చెప్పాలి. మద్యపాన నిషేధమని ఎవ్వరు చెప్పారు నేను చెప్పానా మీరు చెప్పారు. మద్యంపై భవిష్యత్తు ఆదాయాన్ని తాకట్టు పెట్టారు. విశాఖ రాజధాని అని చెప్పి అక్కడి ఆస్తులను కూడా తాకట్టు పెట్టారు. మదనపల్లిలో సబ్ కలెక్టర్ ఆఫీసులో 22 ఏ ఫైళ్లు తగలబెడితే అది అగ్ని ప్రమాదం అంటారా..? దాన్ని విచారణ చేయిస్తే తప్పా. మాజీ మంత్రి వివేకాది గుండెపోటు అంటే నమ్మాలా..? చివరకు మీరే చంపారు అంటే ఒప్పుకోవాలా..? తర్వాత ఆదినారాయణ రెడ్డి చంపేశారు అన్నారు. ముచ్చుమర్రిలో తప్పుచేసిన వారిని వదిలి పెట్టమని చూపించాం. రైతుల ఆదాయం తగ్గిపోయింది. దేశంలోనే ఎక్కువ అప్పు ఉన్న రైతులు రాష్ట్రంలో ఉన్నారు. త్వరగా ఆర్థిక వ్యవస్థను రివైవ్ చేస్తాం. ఎమ్మెల్యేలు ఒక రోడ్డు వేసుకోవాలంటే ఇవ్వలేని పరిస్థితి ఏపీలో ఉంది. నేను సీఎంగా ఉన్న నాలుగు టర్మ్‌లలో ఇలాంటి పరిస్థితి లేదు.. వైసీపీ పాలనలో వచ్చిందని చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వినుకొండ ఘటనలో చంపినవారు ఎవరు..?.. చచ్చిపోయిన వారు ఎవరు..? నీకు సిగ్గుందా..? రాజకీయ ముసుగులో ఎదురుదాడి చేస్తావా...? ఆ ముసుగు తీస్తాం..?మీ బాబాయ్‌ని ఎవరు చంపాడో బయటకు తీయాలి. మాకు బాధ్యత ఉంది.. తప్పనిసరిగా బయటకు తీస్తాం. 36 మందిని మేము చంపామని అన్నావ్...? వాళ్ల పేర్లు చెప్పండి. అందులో నిజం ఉంటే నేను చర్యలు తీసుకుంటాం. అప్పుల గురించి అబద్దాలు చెప్పారు. రూ. 2 లక్షల 75 వేల కోట్లు బటన్ నొక్కి వేశామని చెప్పారు. మరి మిగతా డబ్బులు ఎక్కడ..? రూ. 9 లక్షల 73 వేల కోట్లు అప్పు మీ హయాంలో ఎలా జరిగింది..? మదనపల్లి సబ్ కలెక్టర్ ఆఫీస్‌లో అగ్నిప్రమాదం ఎలా జరిగింది..? అది అగ్నిప్రమాదమని జగన్ అబద్దాలు చెబుతున్నారు. రికార్డ్‌లను కూడా సరి చేయాల్సిన అవసరం ఉంది. బడ్జెట్ సమయంలో అన్ని విషయాలు మాట్లాడుకుందాం. ఎవరో చేసిన తప్పుకు మనం ఫలితం అనుభవి స్తున్నాం. ఎమ్మెల్యేలు వచ్చి ఒక రోడ్డు అడిగితే ఇవ్వలేని పరిస్థితి. నేను మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో ఎప్పుడు ఇలా చేయలేదు. అని చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## గోదావరి వరద బాధితుల్ని ఆదుకుంటాం

### అసెంబ్లీలో సిఎం చంద్రబాబు హామీ

అమరావతి,జూలై26 (ప్రజా మంటలు):
గోదావరి వరద బాధితుల్ని ఆదుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. శుక్రవారం శాసనసభలో ఆయన మాట్లాడుతూ.. తూర్పు, పశ్చిమగోదావరి, కోనసీమ, కాకినాడ, ఏలూరు జిల్లాలు వరద ప్రభావానికి గురయ్యాయని తెలిపారు. 4317 ఎకరాల్లో వరి పంట దెబ్బతింది. 1.06 లక్షల ఎకరాల్లో వరి నాట్లు ముంపునకు గురయ్యాయి. మొక్కజొన్న, పత్తి లాంటి పంటలు కూడా దెబ్బతిన్నాయి. అల్లూరి జిల్లాలోనూ కొన్ని చోట్ల వరద ప్రభావం ఉంది. ఇళ్లు నీట మునిగిన బాధితుల కోసం ప్రభుత్వం సహాయక శిబిరాలు ఏర్పాటు చేసింది. శిబిరాల్లో ఉన్న వారికి రూ.3వేల చొప్పున ఆర్థిక సాయం, 25 కేజీల బియ్యం, లీటర్ పామాయిల్, కందిపప్పు, బంగాళదుంపలు, ఉల్లిపాయలు కేజీ చొప్పున అందిస్తాం. వ్యవసాయశాఖ, హోంశాఖ మంత్రులు క్షేత్రస్థాయికి వెళ్లి వరదబాధితుల్ని పరామర్శించాలని ఆదేశించా. దిల్లీలో నీతిఆయోగ్ సమావేశం కారణంగా బాధితుల్ని పరామర్శించేందుకు వెళ్లలేకపోతున్నా. పంట నష్టాన్ని ప్రాథమికంగా అంచనా వేయాలని మంత్రులు, అధికారులకు ఆదేశాలిచ్చాం‘ అని సీఎం తెలిపారు.

# ప్రాజెక్టుపై రాజకీయం మాని పైకి నీరు ఎత్తండి

## లేదంటే 50 వేల రైతులతో వస్తాం: కేటీఆర్

మహదేవపూర్ జూలై 26 (ప్రజామంటలు):
ప్రభుత్వ పెద్దలు రాజకీయం మానుకొని చిత్తశుద్ధితో రైతుల కోసం కన్నెపల్లి పంపులను నడిపించి ఎత్తున ఉన్న అనేక రిజర్వాయర్లకు నీరు పంపు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు బృందంగా కన్నెపల్లి పంపు హౌస్, మేడిగడ్డ బ్యారేజీని సందర్శించారు. ప్రభుత్వానికి ఆగస్టు రెండవ తేదీ వరకు గడువిస్తున్నామని ఆ లోగా పంపులను నడిపించకుంటే 50వేల మంది రైతులతో కన్నెపల్లి వచ్చి మోటార్లను నడిపిస్తామని కేటీఆర్ అన్నారు. ఎన్డిఎస్ఏ పేరుతో కాంగ్రెస్ బిజెపి రాజకీయం చేస్తున్నదని పోలవరం ప్రాజెక్టులో కాపర్ టౌన్ కొట్టుకుపోతే ఐదు సంవత్సరాలైనా ఎన్డీఎస్సీ నివేదిక ఇవ్వలేదని, నెల లోనే మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలపై నివేదికలు ఇలా వస్తాయని ప్రశ్నించారు. మేడిగడ్డ బ్యారేజీ ఏడవ బ్లాక్ లోని 21 పిల్లరు కుంగితే మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టునే బద్నాం చేస్తున్నారని ఆరోపించారు. ప్రతి ఏటా 18 లక్షల ఆయకట్టను పెంచి, 18 లక్షల అయకట్టును స్థిరీకరించే కామధేనువు కాళేశ్వరం ప్రాజెక్టని పేర్కొన్నారు. ఇంకా 45 శాతం వర్షం కురుస్తుందో లేదో తెలియని పరిస్థితిలో 28 టీఎంసీల సామర్థ్యం కలిగిన లోయర్ మానేరు డ్యాం, మిడ్ మానేరు డ్యాం లు డెడ్ స్టోరేజ్ కంటే రెండు టీఎంసీలు మాత్రమే కలిగి ఉన్నాయని అన్నారు. రాజరాజేశ్వర ప్రాజెక్ట్, అన్నపూర్ణ ప్రాజెక్ట్, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్ లో కనీస స్థాయిలో నీరు లేక వట్టిపోతున్నాయన్నారు. కన్నెపల్లి పంప్ హౌస్ ద్వారా



వీటికి 75 నుండి 80 టీఎంసీల నీరు పంపు చేయవచ్చని కేటీఆర్ అన్నారు. సిద్దిపేట సిరిసిల్ల మానకొండూరు హుస్నాబాద్ దుబ్బాక గజ్వేల్ బోనగిరి మహబూబ్నగర్, కోదాడ తదితర ప్రాంతాల రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. గోదావరిలో కనీసం 30 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తే కన్నేపల్లిలో ఉన్న 17 పంపులలో ఒక్క పంపు ద్వారా ఎత్తిపోయచ్చని అన్నారు. కేవలం రాజకీయ దురుద్దేశంతోనే పంపులు నడిపించడం లేదని విమర్శించారు. కన్నెపల్లి పంపు హౌస్ లో అన్ని మోటర్లు పంపులు ఎత్తిపోయటానికి సిద్ధంగా ఉన్నప్పటికీ, ఇంజనీర్లు ఎత్తిపోయచ్చని చెప్తున్నప్పటికి రైతుల గురించి ఆలోచించడం లేదన్నారు. ప్రపంచవ్యాప్తంగా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులలో సమస్యలు తలెత్తడం మామూలేనని, గ్రౌటింగ్ అనేది ప్రాజెక్టులలో సర్వసాధారణంగా నడిచే ప్రక్రియనని కేవలం ప్రభుత్వ నిర్ణయంలోనే సమస్య ఉన్నదని అన్నారు. తమ ప్రాంతాలకు మీరు అందక రైతులు ఇబ్బంది



పడుతున్నారని గంగుల కమలాకర్, జగదీశ్ రెడ్డిలు విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. కాళేశ్వరం దేవస్థానంలో కేటీఆర్ తో పాటు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం కన్నెపల్లి సందర్శించి విలేకర్ సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం మేడిగడ్డ బ్యారేజీని సందర్శించారు. కృంగిన ప్రదేశం వద్దకు వీరు వెళ్ళకపోవడం విశేషం.

# నేడు నీతిఆయోగ్..

- విపక్షకు నిరసనగా తెలంగాణ గైర్హాజరు
- దుమ్మా కొట్టాలని పలు రాష్ట్రాల ముఖ్యమంత్రుల నిర్ణయం




న్యూఢిల్లీ (ప్రజామంటలు):
నేడు అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ఢిల్లీలో నీతిఆయోగ్ సమావేశం జరుగనుంది. కానీ మొన్న కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు నిధులు కేటాయించనందుకు నిరసనగా తెలంగాణ ప్రభుత్వం ఈ సమావేశానికి హాజరుకాకొద్దని నిర్ణయించుకుంది. ఈ మేరకు రాష్ట్ర శాసనసభ సమావేశాల్లో తీర్మానం చేసిన సంగతి తెలిసిందే. తెలంగాణ మాదిరి పలు రాష్ట్రాల సీఎంలు కూడా ఈ సమావేశానికి హాజరు కావొద్దని నిర్ణయించుకున్నారు. ఇదిలా ఉండగా కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై విపక్షాలు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేస్తోన్న సంగతి తెలిసిందే. దీంతో జులై 27న దిల్లీలో జరగనున్న నీతి ఆయోగ్ పాలకమండలి సమావేశానికి దూరంగా ఉంటామంటూ విపక్షాల కూటమి కి చెందిన వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రకటిస్తున్నారు. ఈక్రమంలో పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ మాత్రం.. నీతిఆయోగ్ భేటీకి హాజరయ్యేందుకు సిద్ధమయ్యారు. బడ్జెట్‌లో కొన్ని రాష్ట్రాలపై వివక్ష చూపించారని.. ఇదే అంశాన్ని సమావేశంలోనే లేవనెత్తుతానని అన్నారు. దీంతోపాటు బెంగాల్ సహా పొరుగు రాష్ట్రాలను విభజించేందుకు కొందరు వ్యూహాలు పన్నుతున్నారని దీదీ ఆరోపించారు. ”నీతి ఆయోగ్ సమావేశంలో కొద్దిసేపు ఉంటా. మాట్లాడేందుకు అవకాశం వస్తే.. బడ్జెట్‌లో విపక్షపాలిత రాష్ట్రాలపై చూపిన వివక్ష, బెంగాల్, పొరుగు రాష్ట్రాలను విభజించేందుకు జరుగుతోన్న కుట్రపై నిరసన వ్యక్తం చేస్తా. లేదంటే, సమావేశం నుంచి బయటకు వచ్చేస్తా” అని మమతా బెనర్జీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఓ కేంద్ర సహాయ మంత్రి చేసిన ప్రతిపాదనను పరోక్షంగా ప్రస్తావించిన దీదీ.. బెంగాల్, బిహార్, ఝార్ఖండ్, అస్సాంలను విభజించే కుట్ర జరుగుతోందన్నారు. పార్లమెంటు సమావేశాలు జరుగుతోన్న వేళ వస్తోన్న ఇటువంటి ప్రకటనలను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. ఇటీవల బడ్జెట్‌లో విపక్షపాలిత రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపించిందని, ఇది సమాఖ్యస్ఫూర్తికి విరుద్ధమని ఇండియా కూటమిలోని పార్టీలు ఆరోపిస్తున్నాయి. దీనికి నిరసనగా ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన శనివారం జరిగే నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానికి దూరంగా ఉంటామని పలు రాష్ట్రాలు ప్రకటించాయి. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, కేరళ సీఎం పినరయి విజయన్, పంజాబ్ సీఎం భగవంత్ మాన్‌తోపాటు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన కర్ణాటక, హిమాచల్, తెలంగాణ ముఖ్యమంత్రులు కూడా ఈ సమావేశానికి దూరంగా ఉండనున్నట్లు సమాచారం. అయితే, ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ మాత్రం ఈ భేటీకి హాజరు కానున్నట్లు తెలుస్తోంది.

# భారత్ ఆధ్వర్యంలో క్వాడ్ సదస్సుకు బైడెన్ హాజరవుతారు

### - శ్వేత సౌధంప్రకటన

న్యూయార్క్ (ప్రజామంటలు):
భారత్ ఆధ్వర్యంలో ఈ ఏడాది జరగనున్న క్వాడ్ దేశాధినేతల సదస్సుకు హాజరయ్యేందుకు అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ కట్టుబడి ఉన్నారని శ్వేత సౌధం ప్రకటించింది. షెడ్యూల్ ప్రకారం ఈ ఏడాది సదస్సు భారత్‌లో జరగాల్సి ఉంది. ఇప్పటికే దీనిని అమెరికా విజ్ఞప్తి మేరకు న్యూఢిల్లీ రీషెడ్యూల్ చేసిన విషయం తెలిసిందే. ”ఈ ఏడాది క్వాడ్ నేతల సదస్సుకు హాజరయ్యేందుకు ఇప్పటికీ మేం కట్టుబడి ఉన్నాం. బైడెన్ ఈసారి ఎన్నికల బరిలో నిలుచోవడం లేదని తేలిపోయింది. దీంతో ఆయన షెడ్యూల్‌లో గతంలో ఎన్నడూ లేనన్ని అవకాశాలున్నాయి. ఈ అవకాశాన్ని వాడుకొని ఆయన విదేశాంగ విధానం అజెండా, జాతీయ భద్రతావకాశాలను ముందుకుతీసుకెళ్లాలన్న అంశంపై మేం అన్వేషణ చేస్తున్నాం. ఇప్పుడే చెప్పేందుకు నా వద్ద షెడ్యూల్ ఏమీ లేదు. వేచి చూడండి” అని శ్వేతసౌధం నేషనల్ సెక్యూరిటీ కమ్యూనికేషన్ సలహాదారు జాన్ కిర్బీ పేర్కొన్నారు. 2020 నుంచి క్వాడ్ సదస్సులు వర్చువల్ విధానంలో జరుగుతున్నాయి. ఈ ఏడాది మాత్రం భారత్‌లో నిర్వహించాలని భావిస్తున్నారు. ఉక్రెయిన్, గాజాలో యుద్ధం కొనసాగుతుండటం.. పర్యావరణ అంశాలు కొలిక్కి రాకపోవడంతో జోబైడెన్ మరికొన్ని కొత్త అవకాశాలను పరిశీలించాలని భావిస్తున్నారని కిర్బీ వెల్లడించారు. ఈ ఏడాది జనవరి చివరివారంలో జరగాల్సిన క్వాడ్ సదస్సును భారత్ పోస్టు చేసింది. తొలుత రిపబ్లిక్ డే, ఆ మర్నాడే ఈ సదస్సు నిర్వహించాలని భావించింది. రిపబ్లిక్ డేకు హాజరయ్యేందుకు అధ్యక్షుడు జోబైడెన్ నిరాకరించడంతో క్వాడ్ సదస్సును కూడా వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకొంది.

# అంతరిక్షంలోనే సునీతా విలియమ్స్ తిరుగు ప్రయాణపై స్పష్టత ఇవ్వని నాసా

టెక్సాస్ (ప్రజామంటలు): అమెరికా-భారత సంతతి వ్యోమ గామి సునీతా విలియమ్స్ ఇంకా అంతరిక్ష కేంద్రంలోనే ఉన్నారు. ఆమె రాక మరింత ఆలస్యం అవుతున్నది. ఇప్పటికే ఆమె తిరుగుప్రయాణం నెల రోజుల ఆలస్యమైంది. తిరిగి భూమికి వచ్చే బోయింగ్ వ్యోమనౌకలో సమస్యలు తలెత్తడంతో .. ఆస్ట్రోనాట్ సునీతా విలియమ్స్‌తో పాటు బుచ్ విల్మోర్ .. స్పేస్ స్టేషన్‌లోనే చిక్కుకున్నారు. అంతరిక్ష కేంద్రానికి వెళ్లి జూన్ మధ్యలోనే తిరిగి రావాల్సిన ఇద్దరు వ్యోమగాలు.. బోయింగ్ వ్యోమనౌకలో థ్రస్టర్ ఫెయిల్యూర్‌తో అక్కడే ఉండ పోయారు. బోయింగ్ స్టార్‌లైనర్ క్యాప్సూల్‌లో.. హీలియం వాయువు లీకవుతున్నట్లు కూడా గుర్తించారు. దీంతో ఆ ఇద్దరు వ్యోమగాములను నాసా అక్కడే ఉంచేసింది. వ్యోమగాములు ఎప్పుడు తిరిగి వస్తారో తెలియదని, ఇంకా ఆ తేదీని నిర్ణయించలేదని నాసా కమర్షియల్ క్రూ ప్రోగ్రామ్ మేనేజర్ స్టీవ్ స్టిచ్ తెలిపారు. స్టార్‌లైనర్‌లోనే విల్మోర్, విలియమ్స్‌ను తీసుకురావడం తమ లక్ష్యం అని పేర్కొన్నారు. స్టార్‌లైనర్ వ్యోమనౌకలో సమస్యలు ఉత్పన్నమైన నేపథ్యంలో.. బ్యాకప్ ఆప్షన్లను కూడా పరిశీలిస్తున్నట్లు స్టిచ్ వెల్లడించారు. స్పేస్‌ఎక్స్‌కు చెందిన డ్రాగన్ క్యాప్సూల్ ద్వారా కూడా వ్యోమ గాములను వెనక్కి తీసుకువచ్చే ప్రయత్నం జరుగుతున్నట్లు తెలుస్తోంది. నాసా వద్ద ఎప్పుడూ ప్రత్యామ్నాయ ప్రణాళికలు ఉంటాయన్నారు. స్టార్‌లైనర్‌లో ఉన్న అయిదు థ్రస్టర్లు విఫలం అయ్యాయని, జూన్ ఆరవ తేదీన స్పేస్‌స్టేషన్‌తో డాకింగ్ సమ యంలో ఈ సమస్య వచ్చినట్లు ఇంజినీర్లు చెప్పారు. దీంట్లో నాలుగు థ్రస్టర్లను రీయాక్టివేట్ చేసినట్లు నాసా పేర్కొన్నది.

# సైనికుల త్యాగాలను దేశం మరవదు

- ఉగ్రవాదులను సమూలంగా పెకిలిస్తాం
- కార్గిల్ అమరులకు ప్రధాని మోడీ నివాళి
- పాక్‌కు పరోక్షంగా గట్టి హెచ్చరికలు
- షింకున్‌లా టన్నెల్ ప్రాజెక్ట్ నిర్మాణ పనులకు శ్రీకారం

లద్ధాఖ్ (ప్రజామంటలు):
దేశం కోసం ప్రాణాలు పణంగా పెట్టి పోరాడిన సైనికుల త్యాగాలకు యావత్ భారతావని ఎప్పటికీ రుణపడి ఉంటుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. కార్గిల్ 25వ విజయ దివస్ ను పురస్కరించుకుని శుక్రవారం ఆయన లద్ధాఖ్ వెళ్లారు. ద్రాస్‌లోని యుద్ధ స్మారకాన్ని సందర్శించి అమర జవాన్లకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాకిస్థాన్‌పై విరుచుకు పడ్డారు. ఉగ్రవాదాన్ని సమూలంగా పెకిలిస్తామని దాయాది దేశాన్ని మరోసారి గట్టిగా హెచ్చరించారు. గతంలో పాకిస్థాన్ పాల్పడిన వికృత ప్రయత్నాలు విఫలమయ్యాయి. అయినా, చరిత్ర నుంచి ఆ దేశం ఎలాంటి గుణపాఠాలు నేర్చుకోలేదు సరికదా.. ఉగ్రవాదం, ప్రాక్సీ వార్‌తో ఇంకా మనపై కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉంది. ఈ రోజు నేను మాట్లాడే మాటలు.. ఉగ్రవాదులను తయారుచేస్తున్న వారికి నేరుగా వినబడతాయి. ముష్కరులను పెంచి పోషిస్తున్న వారికి నేను చెప్పేది ఒక్కటే.. వారి దుర్మార్గపు కుట్రలు ఎన్నటికీ ఫలించవు. మా దళాలు ఉగ్రవాదాన్ని నలిపివేసి.. శత్రువులకు తగిన జవాబిస్తాయి అని మోదీ పాక్‌ను హెచ్చరించారు. కార్గిల్ యుద్దానికి లద్దాఖ్ సాక్షిగా నిలుస్తుంది. అమరుల త్యాగాలకు గుర్తుగా విజయ్ దివస్ జరుపుకుంటున్నాం. మన బలానికి, సహనానికి, వాస్తవాలకు ఈ విజయగాథ నిదర్శనం. దేశం కోసం ప్రాణాలు పణంగా పెట్టిన సైనికులు చిరకాలం గుర్తుండిపోతారు. కార్గిల్ యుద్ధ సమయంలో సామాన్యుడిగా సైనికుల మధ్య ఉండే అదృష్టం నాకు దక్కింది. దేశం కోసం వారు చేసిన పోరాటం నా మదిలో నిలిచిపోయింది. లద్దాఖ్, జమ్మూకశ్మీర్ అభివృద్ధి కోసం ఎలాంటి సవాళ్లనైనా భారత్ అధిగమిస్తుంది. మరికొద్ది రోజుల్లో ఆర్టికల్ 370ని రద్దు చేసి ఐదేళ్లు పూర్తవుతాయి. ఇప్పుడు జమ్మూకశ్మీర్ ప్రజలు సరికొత్త భవిష్యత్తు కోసం ఎదురుచూస్తున్నారు. పెద్ద కలల గురించి మాట్లాడుకుంటున్నారు. ప్రస్తుతం కశ్మీర్ ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలకు నిలయంగా ఉంది. ఈ భూలోక స్వర్గం శాంతి, సౌభ్రాతృత్వం వైపు వేగంగా పరిగెడుతోందని మోదీ తెలిపారు. అంతకుముందు, యుద్ధ స్మారకం వద్ద కార్గిల్ అమరవీరులకు ప్రధాని నివాళులర్పించారు. వీర జవాన్ల కుటుంబసభ్యులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా షింకున్ లా టన్నెల్ ప్రాజెక్ట్ నిర్మాణపనులను ప్రధాని మోదీ ప్రారంభించారు. టన్నెల్ నిర్మాణ ప్రాంతం వద్ద వర్చువల్‌గా తొలి బ్లాస్ట్ చేశారు. 4.1 కిలోమీటర్ల పొడవైన ఈ ట్విన్ ట్యూబ్ టన్నెల్‌ను 15,800 అడుగుల ఎత్తులో నిర్మించనున్నారు. అత్యవసర పరిస్థితుల్లో సాయుధ దళాలను వేగంగా తరలించేందుకు, సైనిక సామగ్రిని చేరవేసేందుకు ఈ సొరంగం సమర్థంగా ఉపయోగపడనుంది. దీని నిర్మాణం పూర్తయితే ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన సొరంగంగా గుర్తింపు సాధించనుంది. పొరుగు దేశం పాకిస్థాన్‌కు ప్రధాని మోదీ వార్నింగ్ ఇచ్చారు. 25వ కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ద్రాస్ సెక్టార్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పాకిస్థాన్ నేరాలకు పాల్పడి గతంలో విఫలం అయ్యిందని, కానీ ఆ చరిత్ర నుంచి ఆ దేశం ఏమీ నేర్చుకోలేదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఉగ్రవాదం, ప్రచ్ఛన్న యుద్ధంతోనే ఆ దేశం జీవనం చేస్తోందని విమర్శించారు. తాను మాట్లాడే ప్రదేశం నుంచి ఉగ్రదాడులకు పాల్పడుతున్న ముఠా నేతలు తన స్వరాన్ని నేరుగా వింటారని, ఉగ్రవాదానికి ఊతం ఇస్తున్న దేశాలకు ఓ విషయాన్ని చెప్పదలుచుకున్నానని, ఆ దేశ కుంచిత ఆలోచనలు ఎన్నటికీ విజయవంతం కావు అని ప్రధాని తెలిపారు. పూర్తి స్థాయి దళాలతో ఉగ్రవాదుల్ని మా సైనికులు అణిచివేస్తారని, శత్రువుకు బలమైన సమాధానం ఇస్తామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. లడాఖ్ అయినా, జమ్మూకశ్మీర్ అయినా, అభివృద్ధికి అడ్డు వచ్చే ఎటువంటి సవాల్‌ను అయినా ఇండియా ఓడిస్తుందని మోదీ అన్నారు. ఆర్టికల్ 370ని రద్దు చేసి ఆగస్టు 5వ తేదీ నాటికి అయిదేళ్లు అవుతుందని, జమ్మూకశ్మీర్ ప్రజలు కొత్త భవిష్యత్తు, కొత్త కలల గురించి మాట్లాడుకుం టున్నారని తెలిపారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, పర్యాటక రంగం.. లడాఖ్, జేకేలో వేగంగా వృద్ధి చెందుతోందన్నారు. కశ్మీర్‌లో కొన్ని దశాబ్దాల తర్వాత సినిమా హాల్‌ను ఓపెన్ చేసినట్లు చెప్పారు. 35 ఏళ్ల తర్వాత శ్రీనగర్‌లో తాజియా ఊరేగింపు జరిగిందన్నారు.

# ఉత్తరాఖండ్‌లో భారీ వరదలు

### - చిక్కుకుపోయిన 50 మంది యాత్రికులు

డెహ్రాడూన్ (ప్రజామంటలు):



భారీ వర్షాలు, కొండ చరియలు విరిగిపడుతుండడంతో 50మంది యాత్రికులు చిక్కుకుపోయిన ఘటన ఉత్తరాఖండ్‌లో చోటుచేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం..ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు కొండ చరియలు విరిగిపడడంతో మార్కండ నదిపై నిర్మించిన తాత్కాలిక చెక్క వంతెన కొట్టుకుపోయింది. ఈనేపథ్యంలో గురువారం యాత్ర నిలిపివేశారు. దీంతో దాదాపు 50 మంది యాత్రికులు, స్థానికులు 11,473 అడుగుల ఎత్తులో ఉన్న మద్మహేశ్వర ఆలయం సమీపంలో చిక్కుకుపోయారు.కాగా గత కొద్దిరోజులుగా భారీ వర్షాలు కురుస్తుండడంతో వాతావరణశాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. గతేడాది కూడా ఈ ఆలయానికి వెళ్లే మార్గంలోని ఓ వంతెన కూలిపోయింది. దీంతో మార్గమధ్యలో చిక్కుకుపోయిన దాదాపు 300 మంది యాత్రికులను ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సురక్షితంగా తరలించాయి.

# కావడి యాత్రలో పేర్లు ప్రదర్శించమని బలవంతం చేయలేం - సుప్రీం

న్యూఢిల్లీ (ప్రజామంటలు):
కావడి యాత్ర మార్గంలో తినుబండారాలు విక్రయించేవారు దుకాణాలపై యజమానులు, సిబ్బంది పేర్లు ప్రదర్శించాలని ఉత్తర్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్‌లు ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే.దీనిని వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలవగా జులై 22న సుప్రీం విచారించి మధ్యంతర స్టే విధించింది. తాజాగా జస్టిస్ హృషికేశ్ రాయ్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్‌ల ధర్మాసనం మధ్యంతర స్టేను పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.గత ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లుగానే పేర్లను బహిర్గతం చేయమని ఎవరినీ బలవంతం చేయలేమని ధర్మాసనం పేర్కొంది. ఎవరైనా యజమానులు స్వచ్ఛందంగా పేర్లను ప్రదర్శించాలనుకుంటే వారిని ఆపేందుకు ఎవరూ బలవంతం చేయకూడదనే ఉద్దేశంతోనే స్టేను విధించామని స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఆదేశాలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై తమ స్పందనలు దాఖలు చేయాలని ప్రభుత్వాలను కోరింది. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వాలు దాఖలు చేసే ప్రత్యుత్తరాలపై తమ స్పందనలు నివేదించేందుకు పిటిషనర్లకు అనుమతిస్తూ తదుపరి విచారణ ఆగస్టు 5కి వాయిదా వేసింది.కావడి యాత్రలో దుకాణాలపై పేర్లు ప్రదర్శించాలనే ఆదేశాలను వ్యతిరేకిస్తూ తృణమూల్ ఎంపీ మహువా మొయిత్రా, ప్రొఫెసర్ అపూర్వానంద్, కాలమిస్ట్ ఆకర్ పటేల్ తదితరులు సుప్రీంలో పిటిషన్లు దాఖలు చేశారు. ఇక, కావడి యాత్ర శాంతియుతంగా సాగేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని తాజాగా ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం సమర్థించుకుంటూ సుప్రీంకోర్టులో వివరించింది.



EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TEL-TEL01938. FILE NO.1349985 PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com